# భద్రాద్రి రాముని పెళ్లి పనులు ప్రారంభం




4లో

సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...




శనివారం 15, మార్చి 2025 8 పేజీలు



2లో

# తీరనున్న డయాలసిస్ రోగుల ఆర్థిక కష్టాలు

- నియోజకవర్గంలో మరో 10 డయాలసిస్ బెడ్లు అందుబాటులోకి
- 200 మంది రోగులకు డయాలసిస్ సేవలు
- ఈనెల 16న కొత్తగూడెం, పాల్వంచ కేంద్రాల్లో డయాలసిస్ మిషన్స్ ప్రారంభించనున్న కూనంనేని
- ప్రభుత్వ ఆస్పత్రుల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు కూనంనేని కృషి

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- పేదవర్గాల ప్రభుత్వ వైద్య శాలల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు చేస్తున్న కృషి ఫలిస్తోంది. నియోజకవర్గంలో డయాలసిస్ సేవలను విస్తరించాలనే లక్ష్యంతో నియోజకవర్గ పరిధిలోని కొత్తగూడెం ఆస్పత్రిరో డయాలసిస్ మిషన్స్ పెంచి సేవలను విస్తరించడంతో పాటు పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని సాధించడంలో కూనంనేని సఫలీకృతులయ్యారు. అసెంబ్లీ ఎన్నికల వరకు నియోజకవర్గంలోని కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో కేవలం ఐదు యంత్రాలు మాత్రమే అందుబాటులో ఉండగా ఎమ్మెల్యేగా కూనంనేని గెలిసిన అనంతరం డయాలసిస్ రోగుల ఇబ్బందులను గుర్తించి మిషిన్ల సంఖ్యను పెంచేందుకు కృషిచేశారు.

# పేదల నడ్డి విరుస్తున్న మైక్రో ఫైనాన్స్ సంస్థలు

- కూలీలు వీధి వ్యాపారులు మధ్యతరగతి వారే లక్ష్యం
- రోజురోజుకు వేధింపులు ఎక్కువవుతున్నాయి
- గిరి గిరి పేరిట సాయంత్రం వసూళ్లు



కొత్తగూడెం సూర్య సింగరేణి( మేజర్ న్యూస్)- సామాన్య మధ్య తరగతి ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని కొంతమంది మైక్రో ఫైనాన్సర్లు పేదల రక్తాన్ని పీడిస్తున్నారు. ఈ మైక్రో ఫైనాన్స్ లు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఖమ్మం, వైరా, సత్తుపల్లి, ఏస్కూర్, సుజాత నగర్, జూలూరుపాడు, కొత్తగూడెం.పాల్వంచ, మణుగూరు, సత్తుపల్లి, ఆశ్వ రావుపేట, మధిర, బోనకల్, ముదిగొండ, భద్రాచలం, ఇల్లందు లతో పాటు పలు మండలాల్లో గల గ్రామాలలో పేదలను టార్గెట్ చేస్తూ వడ్డీ వ్యాపారం దందా కొనసాగుతుంది. సామాన్యుడి నడ్డి విరుస్తున్న మైక్రో ఫైనాన్స్ దందాకు అడ్డుకట్ట వేయకుండా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వడ్డీ వ్యాపారుల ఉచ్చులో చిక్కుకొని ఎన్నో నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయి. కొన్ని సందర్భాల్లో వాయిదాలు చెల్లించలేని వారిపై దాడులకు సైతం వెనకాడడం లేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

2లో

# రంజాన్‌లో దానధర్మాలకు విశేష ప్రాధాన్యం





- జకాత్ ఫిత్రా సదహా పేరిట పేదలకు సాయం
- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా
- ఇమాన్, నమాజ్, రోజా, జకాత్, హజ్, అనేవి ఇస్లాం మతానికి మూల స్తంభాలు
- రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీామ్ ఖురేషి

2లో

# మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు

మంచుకొండ లిఫ్ట్ పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల

ఖమ్మం/ రఘునాథ పాలెం, మార్చి -14: రైతులకు సాగునీరు అందించే మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

2లో



# తీరనున్న డయాలసిస్ రోగుల ఆర్థిక కష్టాలు

మొదటి పేజీ తరువాయి

పలుమార్లు రాష్ట్ర ముఖ్య మంత్రి, మంత్రులను, వైద్యశాఖ ఉన్నతాదాధికారులను సంప్రదించి నియోజకవర్గానికి ఏడాదికాలంలో అదనంగా 15 యంత్రాలను మంజూరుచేయించగలిగారు. ప్రస్తుతం పాల్వంచలో ఐదు మిషన్లు అందుబాటులో ఉండగా మరో ఐదు మిషన్లు, కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రస్తుతం ఐదు మిషన్లు అందుబాటులో ఉండగా మరో ఐదు మిషన్లు అందుబాటులోకి రానున్నాయి. ఈనెల 16న కూనంనేని చేతులమీదుగా నూతనంగా మంజూరైన మిషన్లు ప్రారంభింపచేయనున్నారు. నియోజకవర్గంలో 20 మిషన్లు డయాలసిస్ రోగులకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుండగా ప్రతి రోజు రెండొందల మందికి డయాలసిస్ సేవలు అందనున్నాయి. కొత్తగూడెం ఆస్పత్రిలో 15 మిషిన్లకు పెంచేందుకు కృషి జరుగుతోంది, ఇందుకు సంబందించిన సర్వే పూర్తి కాగా నెలరోజుల వ్యవధిలో మరో ఐదు మిషిన్లు మంజూరు కానున్నాయి. రాష్ట్ర వ్యాపితంగా ఏ నియోజకవర్గంలోనూ ఇరవై మిషన్లు అందుబాటులో లేని పరిస్థితి ఉండాగా కేవలం కొత్తగూడెం నియోజకవర్గంలో కూనంనేని కృషితో పేద రోగులకు 20 మిషన్లు డయాలసిస్ సేవలు అందనున్నాయి. ప్రభుత్వ వైద్య శాలల్లో డయాలసిస్ యంత్రాలు అందుబాటులోకి రావడంతో ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఒక్క సిట్టింగుకు సుమారు రూ.3 వేల నుంచి రూ.6వేలు వెచ్చించి పెదలు ప్రాణాలు నిలుపుకునే పరిస్థితులు అధిగమించినట్లైంది. డయాలసిస్ యంత్రాల మంజూరు కోసం, ప్రభుత్వ వైద్యం బలోపేతం కోసం కూనంనేని చేస్తున్న కృషిని పేదవర్గాల హర్షిస్తున్నాయి.

# మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,హోరైతులకు సాగునీరు అందించేందుకు మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేసుకున్నామని అన్నారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి సంబంధిత అధికారులకు సూచించారు. ప్రాజెక్టు పనుల పురోగతి, ల్యాబ్, ప్రెజర్ మెయిన్స్, కంట్రోల్ ప్యానెల్స్, మోటార్ల ఏర్పాటు వంటి వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈఈ, డిఈ లు జరుగుతున్న పనుల పురోగతిని మంత్రికి వివరించారు. మంచుకొండ ఎత్తిపోతల పథకానికి సంబంధించి మిగిలి ఉన్న ప్రెజర్ మెయిన్స్ పనులు మార్చి 25 లోపు పూర్తి చేస్తామని, మార్చి 17 నాటికి మొదటి స్లాబ్ నిర్మాణం అయిపోతుందని, ఆ తదుపరి నాగార్జున సాగర్ కాలువ నుంచి నీటిని తీసుకునేందుకు వీలుగా పనులు చేపడతామని అన్నారు. రైతులతో ఎటువంటి సమస్య లేకుండా సమన్వయం చేసుకుంటూ ఉండాలని, రైతుల పంటలకు నష్టం జరగకుండా పనులు వేగవంతం కావాలని మంత్రి అన్నారు. ఈ తనిఖీలలో మంత్రి వెంట నీటి పారుదల శాఖ ఈఈ అనన్య, డీఈఈ ఝాన్సీ, ఏఈఈ శ్రీరామ్, రాజీవ్ గాంధీ, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## బంజారా భవన్‌లో ఘనంగా హోలీ వేడుకలు



**పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్)–** బంజారా భవనం పాల్వంచ కమిటీ ఆధ్వర్యంలో హోలీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా ఈ రంగుల హోలీతో మీ జీవితం సంబరాలయం కావాలని ఆశిస్తూ పాల్వంచ బంజారా భవనం కమిటీ తరపున బంజారా సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ వేడుకలలో పాల్వంచ బంజారా భవనం కమిటీ అధ్యక్షులు బాలునాయక్, ప్రధాన కార్యదర్శి కొర్ర రాములు,ట్రెజరర్ సక్ రామ్ నాయక్, కార్యనిర్వాహక అధ్యక్షులు భూక్య చందు నాయక్, సహాయ కార్యదర్శి భూక్య హిరణ్ గాంధీ నాయక్, డి టీఎస్ జెన్కో డిఇ లు భూక్య మంగీలాల్ నాయక్, డి ఈ బలరాం నాయక్, డిఈ రాందాస్ నాయక్, ఏఈ నాగేశ్వరావు కేసులాల్, ఎం నాగేశ్వరావు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లి గుడిలో పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** హోలీ సందర్భంగా పెద్దమ్మతల్లి గుడిలో జరిగిన పూజల్లో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నూతనంగా నిర్మించిన శివాలయం దేవాలయంలో జరిగిన పూజల్లో కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పెద్దమ్మతల్లి ఆశీస్సులతో అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంధం నర్సింహారావు, దారా చిరంజీవి, బానోత్ బాలాజీ, తదితరులుపాల్గొన్నారు.

# పేదల నడ్డి విరుస్తున్న మైక్రో ఫైనాన్స్ సంస్థలు

మొదటి పేజీ తరువాయి

ఎలాంటి అనుమతులు లేకుండానే కోట్ల రూపాయల లావాదేవీలు జరుగుతున్న జిల్లా అధికార యంత్రాంగం చోద్యం చూస్తుందన్న ఆరో పణలు ఉన్నాయి. జిల్లా కేంద్రంతో పాటు పలు మండల కేంద్రాలలో చిన్న రూములను అద్దెకు తీసుకొని జిల్లా వ్యాప్తంగా తమ దందాను విస్తరింప చేసుకుంటున్నారు. అడ్డగోలుగా దోపిడీ చేస్తూ అమాయక నిరుపేదల అవసరాలను ఆసరాగా చేసుకుంటున్న ఫైనాన్స్ సిబ్బంది వాయిదాల పద్ధతిలో అప్పులు చెల్లించాలంటూ అధిక వడ్డీలను వసూళ్లు చేస్తున్నారు. ఎక్కువగా దినసరి కూలీలు, నిరక్షరాస్యులే కావడంతో సిబ్బంది చెప్పిందే లెక్కగా మారుతుంది. రుణాలు ఇచ్చే సమయంలో ఇన్సూరెన్స్ డాక్యుమెంట్ చార్జీల పేరిట అదనపు వస్తువులకు ఎగబడుతున్నారు. పట్టణాలు గ్రామాలు అనే తేడా లేకుండా వడ్డీ వ్యాపారం కొనసాగిస్తున్నారు. నూటికి రూ.5 నుంచి రూ.10 శాతం వరకు వడ్డీతో అప్పులు ఇస్తూ బలవంతపు వసూళ్లకు ఎగబడుతున్నారు. అత్యవసర సమయంలో అయితే 20శాతం వరకు వడ్డీలు వాసులు చేస్తున్నట్లు సమాచారం. గ్రామాల్లో కొంతమంది మహిళలను గ్రూపులుగా ఏర్పాటు చేసి రుణాలను మంజూరు చేస్తున్నారు. ఒక్కో గ్రూపుకు రూ.2500 నుంచి రూ. 3000 వరకు అదనంగా దండుకుంటున్నారు. ఏజెంట్లు చెప్పే మాయ మాటలకు అమాయక ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. ఏదైనా ఒక నెల వాయిదా చెల్లిం చకపోతే వడ్డీల మీద వడ్డీలు వేస్తూ అధికంగా వసూలు చేస్తున్నారు. ఇంట్లో ఎవరైనా అనారోగ్య బారిన పడి చనిపోయిన ఇంటి ముందు శవం ఉన్న వడ్డీ మాత్రం చెల్లించాల్సిందే అని బెదిరింపులకు దిగుతున్నారు. కొన్ని సందర్భాల్లో వాయిదాలు చెల్లించలేని పరిస్థితుల్లో పత్తిళ్లు పెరిగి పోతున్నాయి. అసలే గ్రామాల్లో నీతి నిజాయితీ పరువు ప్రతిష్ఠలకు పోతున్న అమాయక ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో ఉరి తీసుకుంటున్న పరిస్థితులు ఎదురవుతున్నాయి.

### కట్టడి చర్యలు కరువు

మారుమూల గ్రామాల్లో విచ్చలవిడిగా సాగుతున్న మైక్రో ఫైనాన్స్‌లపై నిఘా కరువు అవుతుందన్న ఫిర్యాదులు వస్తున్నాయి. గ్రామాల్లో తరచుగా ఫైనాన్స్ సిబ్బంది అమాయక ప్రజల మధ్య ఘర్షణలు జరుగుతున్న బయటకు రాకుండా జాగ్రత్త పడుతున్నారు. ఎలాంటి పెట్టుబడి ఖర్చు లేకుండా తేలికగానే వస్తున్న అప్పులకు అలవాటు వడిన కొందరు మైక్రో ఫైనాన్స్ మాఫియా మాయలో పడి తీవ్రంగా నష్టపోతున్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని అమాయక ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. రోజువారీ, వారం, నెల వారి పేరిట అప్పులు ఇస్తూ వాయిదాలు పద్ధతిలో వసూలు చేస్తున్నారు. తెల్లవారుజామున సాయంత్రం వేళల్లో ఇంటికి వచ్చి వడ్డీ అసలుతో సహా వాయిదాలను చెల్లించాలని ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారు. ఇదంతా బహిరంగంగానే జరుగుతున్న ఏ అధికారి కూడా స్పందించడం లేదని వాపోతున్నారు.వడ్డీ వ్యాపారుల ఆగడాలను తట్టుకోలేక చిరు వ్యాపారాలు అమాయక కూలీలు,గిరిజనులు నిత్యం భయాందోళనకు గురవుతున్నారు. కొన్ని సందర్భాల్లో ఇంట్లోకి చోరబడి వాయిదాలు చెల్లించాలంటూ బల వంతానికి దిగుతున్నారు. మైక్రో ఫైనాన్స్ రుణాలపై ఏమాత్రం అవగాహన లేని అమాయన నిరుపేదలు అప్పు చెల్లించేందుకు మళ్లీ అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. చేసిన కష్టమంతా ఫైనాన్స్ వాయిదాలు వడ్డీలకే సరిపోవ డంతో కుటుంబ పోషణ భారంగా మారిందని పలువురు మహిళలు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ఈ మైక్రో ఫైనాన్స్ పై దృష్టి సారించి మైక్రో ఫైనాన్స్ బారిన పడిన ప్రజలకు భరోసా ఇచ్చి న్యాయం చేయాలని, మైక్రో ఫైనాన్స్ ని కట్టడి చేయాలని జిల్లా ప్రజానీకం కోరుకుంటుంది.

# రంజాన్‌లో దానధర్మాలకు విశేష ప్రాధాన్యం



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) –** రంజాన్ మాసంలో దానధర్మాలకు విశేష ప్రాధాన్యం ఉందని, జకాత్ ఫిత్రా సదహ పేరిట పేదలు అభాగ్యులు ఆపన్నులకు సాయం చేస్తారని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా అన్నారు. రైల్వే కాలనీ మస్జిద్ ఏ బైతునూర్ నిర్వాహకులు ఎండి అమీర్‌ఖాద్రి వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులోహాజరైన షాబిర్ పాషా, నయీమ్‌ఖురేషి మాట్లాడారు.ఈ కఠోర ఉపవాస దీక్షలో భాగమైన ముస్లిం సోదరులకు వారి కుటుంబ సభ్యులకు రంజాన్ నెల శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా రంజాన్ సందర్భంగా మసీదు కమిటీ సభ్యులు షాబీర్ పాషా, నయీమ్ ఖురేషిలను సన్మానించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు, ఖాజాభాయ్, ఖిమత్భాయ్, ఖమర్ బాయ్, ఖాజా పాషా బాయ్, జాఫర్ భాయ్, జైలుద్దీన్ భాయ్,యూసుఫ్ బాబా,అహ్మద్ భాయ్,ఎండీ జమాల్, బాబుజని ఖాన్, సైద్ తాజుద్దీన్, ఫైజుద్దీన్,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోరం కనకయ్య స్వగృహంలో, క్యాంపు ఆఫీస్‌లో సందడిగా హోలీ సంబరాలు







**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య స్వగృహంలో, ఇల్లందు ఎమ్మెల్యే కాంప్ కార్యాలయంలో,పట్టణంలోని పలు కూడళ్లలో సందడి సందడిగా ప్రజలు, రంగులను ఒకరిపై ఒకరు చల్లుకుంటూ అంబరాన్నంటిన సంబరాలు జరుపుకున్నారు. గురువారం రాత్రి పెద్ద పెద్ద కర్ర దుంగల తోనూ, వాసాలతోను కామ దహనం చేసి కేరింతలతో సంబరాలు జరుపుకున్నారు. శుక్రవారం హోలీ పండగ సందర్భంగా ఇల్లందు డీఎస్పీ చంద్రభాను పట్టణ, సీఐ బత్తుల సత్యనారాయణ, టేకులపల్లి సిఐ సురేష్, ఆళ్లపల్లి ఎస్సై, బోడ్ ఎస్సై, ఇల్లందు పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి,బొల్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్ రావు, హరి హర క్షేత్ర ఆలయ చైర్మన్ గందే సదానందం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య స్వగృహానికి వెళ్లి కనకయ్య లక్ష్మి దంపతులకు హోలీ పండగ శుభాకాంక్షలు తెలిపి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని తమ ఆనందాన్ని సంతోషాన్ని పంచుకున్నారు. తోలుత ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాలాజీ నగర్ మాజీ సర్పంచ్ పాయం స్వాతి, సుదిమల్ల మాజీ సర్పంచ్ కల్తీ పద్మ, పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, బొల్ల సూర్యం, పాయం ఆంజనేయులు, చిల్లా శ్రీనివాసరావు హరి హర క్షేత్రం ఆలయ చైర్మన్, గందే సదానందం తదితరులు రంగులు చల్లుకుంటూ హోలీ పండగను ఆనందంతో కేరింతలతో ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ తమ సంతోషాన్ని ఆనందాన్ని వెలిబుచుకున్నారు. కోరగుట్ట వాకర్స్ ఆధ్వర్యంలో సహజ సిద్ధమైన రంగులు వాడుతూ పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిస్తూ ఘనంగా హోలీ వేడుకలను జరుపుకున్నారు. ఇల్లందు పట్టణంలోని ఆమ్ బజార్లో, మార్వాడి వ్యాపారస్తులు, ఆర్య వైశ్య వ్యాపారస్తులు, పట్టణంలోని పలుకూడళ్లలో యువత, ఇండ్లలో స్త్రీలు, మండలంలోని పలు గ్రామాలలో ప్రజలు ఆనందోత్సవాల మధ్య రంగులు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ హోలీ పండుగను జరుపుకున్నారు.

# ఒక్క విద్యార్థి... 5 ప్రభుత్వ ఉద్యోగాలు



**ఐఎన్ టియూసి నేత రజాక్ తనయుడు**

**నా కృషికి ఫలితం దక్కింది**

**తల్లిదండ్రుల, గురువుల ప్రోత్సహం మరువలేనిది**

**మొహమ్మద్ హఫ్రీద్**

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రుద్రంపూర్ గ్రామానికి చెందిన యువ ప్రతిభావంతుడు మొహమ్మద్ హఫ్రీద్, ఒకే సంవత్సరంలో నాలుగు ప్రభుత్వ ఉద్యోగాల్లో సెలెక్ట్ అయి అందరి దృష్టిని ఆకర్షించాడు. అతను టిఎస్ పి ఎస్ సి , ఆర్ఆర్ బి ఎన్ టిపిసి, ఎస్ఎస్ సిసి జిఎల్ ,జూనియర్ లెక్చరర్ పరీక్షల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి, ఏకకాలంలో 5 ఉద్యోగ అవకాశాలను సాధించాడు.

### కుటుంబ నేపథ్యం :

మొహమ్మద్ రజాక్, ఫాతిమా దంపతులకు ఇద్దరు కుమారులు , మొదటి కుమారుడు మొహమ్మద్ పాషా జూనేద్ ఎంటెక్, ఎల్ఎల్ బి పూర్తి చేసి వ్యాపారం చేస్తున్నాడు, రెండో కుమారుడు అయిన మొహమ్మద్ హఫ్రీద్ బిఈ - మెకానికల్ ఇంజనీరింగ్ లో పట్టబద్ధుడై, ఎం ఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పూర్తి చేశాడు. చదువుపై ఎనలేని ఆసక్తి ఉన్న అతను బీటెక్ పూర్తయ్యేలోపే పోటీ పరీక్షలపై దృష్టి పెట్టాడు.ఆర్ఆర్ బి ఎన్ టిపిసి 2020 నోటిఫికేషన్ లో సెంట్రల్ గవర్నమెంట్ ట్రెయిన్ మేనేజర్ గా ఉద్యోగం సాధించి, తన ప్రిపరేషన్ కి అడ్డంకి అవుతుందని రిజైన్ చేసి పోటీ పరీక్షలపై దృష్టి పెట్టాడు.ఆ క్రమం లో ఎస్ఎస్ సి సిజిఎల్ నోటిఫికేషన్ లో పోస్టల్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగం సాధించాడు. ఆ తరువాత ఎస్ సిసిఎల్ జూనియర్ అసిస్టెంట్ పరీక్షలో 171వ ర్యాంక్ సాధించాడు.టిఎస్ పిఎస్ సి గ్రూప్ 4 లో జిల్లా ఫస్ట్ వచ్చిన అతను ప్రస్తుతం రెవెన్యూ డిపార్ట్మెంట్ లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్నారు.

### తాజా గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన

గ్రూప్ -1 లో 448 మార్కులు సాధించాడు, గ్రూప్ -2 లో 377 మార్కు తో స్టేట్ 313 ర్యాంక్ సాధించాడు, గ్రూప్ -3 లో స్టేట్ 22వ ర్యాంక్ సాధించాడు. జూనియర్ లెక్చరర్ లో స్టేట్ 21వ ర్యాంక్ సాధించాడు. ఈరోజు తన కృషికి ఫలితం దక్కింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగిగా ఎంపిక కావడం నాకు గర్వకారణం మాత్రమే కాకుండా, సమాజానికి సేవ చేసే గొప్ప అవకాశంగా భావిస్తున్నాను. తన విజయానికి తల్లిదండ్రుల సహాయం అమూల్యమైనదని, వాళ్లు తనకు పూర్తిగా మద్దతు అందించారన్నారు. ఎప్పుడూ ప్రోత్సహిస్తూ ఉండేవారని, ముఖ్యంగా కఠిన సమయాల్లో వాళ్ల మద్దతు నాకు బలాన్నిచ్చింది" అని మొహమ్మద్ హఫ్రీద్ తెలిపాడు.తన విజయానికి తోడ్పడిన నా కుటుంబ సభ్యులు, గురువులు, స్నేహితులు, మరియు మెంటార్లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల సంక్షేమానికి కృషి చేస్తూ, న్యాయసూత్రాలను అనుసరిస్తూ, నా బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తాను అని మొహమ్మద్ హఫ్రీద్ తెలియజేశారు.ఆరంభంలో కొన్ని అడ్డంకులు ఎదురైనప్పటికీ, తన నిరంతర కృషి, క్రమశిక్షణ, మరియు సమయపాలన వల్ల విజయాన్ని సాధించగలిగానని అంటున్నాడు. సరైన ప్రణాళిక వేసుకొని చదివితే, నిరంతరం ప్రయత్నిస్తే ప్రభుత్వ ఉద్యోగం సాధించటం సాధ్యమే" అని మొహమ్మద్ హఫ్రీద్ అభ్యర్థులకు సలహా ఇచ్చాడు.

### కుటుంబ సభ్యుల ఆనందం

వారి కుమారుడు ఘన విజయాన్ని సాధించడంతో తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. "మా కుమారుడు చిన్నప్పటినుంచి కష్టపడే పిల్లాడు. చదువుపై ఆసక్తి ఎక్కువ. అతని కృషికి ఇవాళ ఫలితం వచ్చింది" అని తండ్రి మొహమ్మద్ రజాక్ ఆనందం వ్యక్తం చేశారు. తల్లి భావోద్వేగంతో మాట్లాడుతూ, "తన ప్రతి ప్రయత్నంలో మేము వెన్నుదన్నుగా నిలిచాం. ఇప్పుడు అతని కల నెరవేరింది. మాకు గర్వకారణంగా మారాడు" అని అన్నారు. ఈ ఘనత సాధించిన విద్యార్థికి శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులోమరిన్ని విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నాం.

# ఆటో స్టాండ్ వద్ద మంచినీటి ట్యాంక్ ఏర్పాటు..





ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ ఆటో స్టాండ్ వద్ద ప్రయాణికులకు మంచి నీటి ఎద్దడి ఉండకూడదని సదుద్దేశంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ నీటి ట్యాంకును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం రిబ్బన్ కట్ చేసి మంచినీటి ట్యాంక్ ని ప్రారంభించారు. ఆయనను ఆటో యూనియన్ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ సభ్యులు మాట్లాడుతూ ప్రయాణికులు బస్సు, ఆటోల కోసం వేచి చూసేటప్పుడు నీడ లేదని గమనించి గతంలో వనమా గాంధీ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సొంత ఖర్చులతో బస్ షెల్టర్ నిర్మాణం చేశారని అదేవిధంగా ప్రయాణికులకు మంచినీటి ఎద్దడి లేకుండా నూతనంగా ట్యాంక్ ని ఏర్పాటు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. గ్రామ పెద్దలందరూ వనమా గాంధీని ఆదర్శంగా తీసుకొని గ్రామ ప్రజలకు ఉపయోగపడే ప్రజాసేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఆటో యూనియన్ సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన టీజీ ఐడిసి చైర్మన్ మువ్వా.. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ





**దమ్మపేట సూర్య (మేజర్న్యూస్)-** మండలంలోని పలు గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ఐడీసీ చైర్మన్ పువ్వా విజయబాబు, స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ శుక్రవారం పర్యటించారు.నాచారం గ్రామంలో శ్రీ జగదాంబ సమేత జయ లింగేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శిం చుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా మొద్దులగూడెం ఏకుల పోతమ్మ తల్లి ఆలయంలో జరుగుతున్న తిరునాళ్ల మహోత్సవం సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ క్రమం లోనే ఆసన్నగూడెం, ముష్టిబండలో ఇటీవల వివాహం జరిగిన నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆనందోత్సాహాల నడుమ హెూలీ పండుగ

### చిన్నా పెద్ద తేడా లేకుండా రంగులు పులుముకున్న ప్రజలు





**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-** మండలంలో శుక్రవారం హెూలీ పౌర్ణమి సందర్భంగా ప్రజలు హెూలీ పండుగను జరుపుకున్నారు.చిన్న పెద్ద,అడా మగ అనే తారతమ్యం లేకుండా రంగులను పులిముకున్నారు.స్నేహితులతో కలిసి గ్రామ వీధుల వెంట తిరుగుతూ రంగుల పండుగ హెూలీ లో పాల్గొన్నారు.మరీ కొందరు పలు వినోద కార్యక్రమాలు నిర్వహించి నృత్యాలు చేస్తూ పండుగ జరుపుకున్నారు.అనంతరం పండుగ స్నానాలు ఆచరించి హెూలీ పౌర్ణమి సందర్భంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.మండల ప్రజలు ఆనందొత్సాహల నడుమ హెూలీ పండుగను జరుపుకున్నారు.

# ప్రభుత్వ దిష్టిబొమ్మ కాల్చివేతను అడ్డుకున్న పోలీసులు




**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** అసెంబ్లీ సమావేశంలో సూర్యాపేట ఎమ్మెల్యే గుంట కండ్ల జగదీశ్ రెడ్డి సస్పెండ్ అక్రమమని నిరసిస్తూ శుక్రవారం స్థానిక జగదాంబ సెంటర్లో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేయడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకొని బొమ్మను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ప్రభుత్వ దిష్టిబొమ్మను కాల్చడానికి ప్రయత్నించిన టిఆర్ఎస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ద

# వాలీబాల్ టోర్నమెంటును ప్రారంభించిన మాజీ జెడ్పీటీసి పైడి



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) -** మండల పరిధిలోని గురవాయిగూడెం గ్రామంలో గ్రామ యువకులు ఏర్పాటుచేసిన వాలీబాల్ టోర్నమెంట్ ను జిల్లా రాజకీయ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ లో పాల్గొనే క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడాకారులు విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు చిన్న శెట్టి యుగంధర్, ఉద్యమనేత ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# రొయ్యల కుమార్‌ను పరామర్శించిన టీజీ ఐడిసి చైర్మన్ మువ్వా, ఎమ్మెల్యే జారే



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)-** ఇటీవల అనారోగ్యం కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ యువనేత రొయ్యల కుమార్‌ను తెలంగాణ రాష్ట్ర ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు, అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ లు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుమార్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పూర్తిగా కోలుకునే వరకు ఇంటి వద్దనే ఉండి విశ్రాంతి తీసుకోవాలని ఆయనకు సూచించారు. కుమార్‌ను పరామర్శించిన వారిలో మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్, మండల నాయకులు చిన్నశెట్టి యుగంధర్, సాయిల నరసింహారావు, పగడాల రాంబాబు, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు ఏసు మణి, తదితరు నాయకులు ఉన్నారు.

# సుజాతనగర్‌లో ఘనంగా హెూలీ సంబరాలు

### హెూలీ అందరి జీవితాల్లో రంగులు నింపాలి

### టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు




**సుజాతనగర్, సూర్య (మేజర్ న్యూస్)-** పండగ వేళ టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు నాయకులు, కార్యకర్తలతో కలిసి రంగులు చల్లుతూ హెూలీ పండగ సంబరాలలో మునిగిపోయారు. హెూలీలో సాంప్రదాయ రంగులు పూసుకున్నారు. ఈ హెూలీ పండుగ అందరి జీవితాల్లో రంగులు నిండాలని వారి జీవితాలు రంగుల మాయం కావాలని ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.

## అగ్ని ప్రమాదంలో బాధిత కుటుంబానికి బాదావత్ హరీష్ ఆర్థిక సాయం

### క్వింటా బియ్యం, రూ 3వేలు,నిత్యావసర సరుకులు అందచేత



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** మండలంలోని బేతాలపాడు పంతులు తండాలో ప్రమాదవశాత్తు పూరి గుడిసె కాలిపోయి సర్వస్వం కోల్పోయిన బానోత్ రాందాస్ కుటుంబానికి పడమటి నరసాపురం మాజీ వార్డు మెంబర్ బాదావత్ హరీష్ ఆర్థిక సహాయం అందజేశారు. అగ్ని ప్రమాదంతో పూరిల్లు కాలిపోయి నిరాశ్రయులైన రాందాస్ కుటుంబానికి హరీష్ కుమార్, బేతాళపాడు లోని మిత్ర బృందం కలసి రూ 3వేలు, క్వింటా బియ్యం, నిత్యవసర సరుకులు, బట్టలు,ఇతర సామాగ్రిని అందించారు. వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి ఇచ్చిన స్ఫూర్తితో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు హరీష్ తెలిపారు. ఈ కార్యక్రమలో బానోతు నరేష్,బానోతు తులసి రామ్, ఆంగోత్ శివకుమార్, గుగులోతు సుందర్, భానోత్ కిరణ్, రమేష్, నగేష్, రైస్ మిల్ శివ, గుగులోత్ వీరబాబు, ఆంగోతు శోభన్, మూడు నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీత లక్ష్మి ఇంటి వద్ద హోలీ సంబరాలు



**కొత్తగూడెం మున్సిపాలిటీ, సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపులక్ష్మి, కాపు కృష్ణ టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ ఇంటి వద్దకు సింగరేణి కార్మికులు కొత్తగూడెం నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, మహిళాలు,ప్రజలు భారీ ఎత్తున చేరుకొని రంగులు చల్లుకొని హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.కాపు సీత లక్ష్మి మాట్లాడుతూ "హోలీ పండుగ ప్రేమ, ఐక్యతకు ప్రతీక అన్నారు. ఇలాంటి సందర్భాల్లో అందరూ కలిసి ఉత్సాహంగా జరుపుకోవడం చాలా ఆనందదాయకం. ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకల్లో పలువురు ప్రముఖులు పాల్గొని హోలీ పండుగను మరింత అందంగా మార్చారు. రంగుల హోలీ సంబరాలు, మ్యూజిక్, నృత్యాలతో కొత్తగూడెం ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది.

## హోలీ సంబరాల్లో పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య.



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** మండలంలోని కోయగూడెం గ్రామం లో హోలీపండుగ సందర్బంగా ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య నివాసంలో రంగులతో హోలీ సంబరాలలో పాల్గొన్ని నియోజకవర్గ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు ఎమ్మెల్యే తో పాటు సతీమణి లక్ష్మి శుక్రవారం తెలిపారు.ఈ కార్యక్రమం లో చుక్కాలబోడు పంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా సర్దార్,కస్నా,సేవా, మోతిలాల్, శ్యామ్, కృష్ణ, వీరన్న,ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ పండుగ వేడుకలు



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** హోలీ వేడుకలు చంద్రుగొండ మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు తీరొక్క రంగులను ఒకరిపై ఒకరు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రధాన కూడళ్లలో యువత నృత్యాలు చేసుకుంటూ సందడి చేశారు. ఇక చిన్నారుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. గ్రామాల్లో మహిళలు పెద్ద ఎత్తున హోలీ వేడుకలు జరుపుకొని సంతోషం వ్యక్తం చేశారు. హోలీ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై శివరామకృష్ణ తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

## హోలీ పండుగ సంతోషంగా జరుపుకోవాలి : మనీషా రాహుల్





**భద్రాచలం ఐటిడిఏ, సూర్య(మేజర్ న్యూస్)-** హోలీ పండుగ అనేది గిరిజనులు, మార్వాడీలు సాంప్రదాయ బద్దంగా జరుపుకునే పండుగ హోలీ అని, చిన్నపిల్లల నుండి పెద్దవారి వరకు రంగులు పూసుకుని ఆనందంగా కేరింతలు కొడుతూ సంతోషంగా హోలీ పండుగ జరుపుకుంటారని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సతీమణి మనీషా అన్నారు. శుక్రవారం హోలీ పండుగ సందర్భంగా ఐటీడీఏ ఆవరణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ సూచనల మేరకు ఆమె తన కుటుంబ సభ్యులతో ఐటిడిఎ మహిళ సిబ్బందితో ఆనందంగా కేరింతలు కొడుతూ హోలీ పండుగ వేడుకలలో పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది చిన్న పిల్లలు అందరూ ప్రశాంత వాతావరణంలో హోలీ పండుగ అనేది సంతోషంగా జరుపుకోవాలని, వాగులు, వంకలు, గోదావరి స్నానానికి వెళ్లి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని, మనలో ఉన్న చెడుని తొలగించు కోవాలని, ఈ సంవత్సరం పాటుగా మనం చేసినటువంటి కార్యక్రమాలు అన్నీ మర్చిపోయి ఇకనుంచి మనకు మంచి జరగాలి అని కోరుకుంటూ అలాగే సమాజానికి కూడా మంచి జరగాలని ఉద్దేశంతో హోలీ పండుగను ప్రతి సంవత్సరం జరుపు కుంటామని, ముఖ్యంగా మన దేశంలో ఉన్నటువంటి బంజారా, కోయ, ఆదివాసి గిరిజన తెగలు ఎక్కువగా చేసుకునే పండుగలలో హోలీ పండుగ ఎంతో ముఖ్యమైనదని, మనతో పాటుగా మార్వాడి సోదరులు కూడా ఈ పండుగను ఎంతో ఘనంగా నిర్వహించు కుంటారని, భారత దేశంలో ముఖ్యంగా దక్షిణ భారత దేశం కంటే ఉత్తర భారత దేశంలో హోలీ పండుగను దిగ్విజయంగా చేసుకుంటారన్నారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్నటువంటి అధికారులు, ఆదివాసి గిరిజనుల కుటుంబాలు, ఉపాధ్యాయులు, గిరిజన విద్యార్థినీ విద్యార్థులు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ మరి ఒకసారి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆమె అన్నారు.అనంతరం ఐటీడీఏ మహిళ సిబ్బంది, ఐటీడీఏ నివాస గృహాలలోని మహిళలు చిన్నపిల్లలతో కుటుంబ సభ్యులతో కలిసి రంగులు చల్లుకొని అందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏసీఎంవో రమణయ్య, డిఈడి కళాశాల ప్రిన్సిపాల్ ధనలక్ష్మి,ఐటీడీఏ లోని వివిధ విభాగాల సిబ్బంది రామకృష్ణారెడ్డి, రాందాస్, సమ్మయ్య, రమణమూర్తి, మీసాల కృష్ణయ్య, వీరాస్వామి, ప్రసాద్,మహిళా ఉద్యోగులు మాధవి, ప్రియాంక, పద్మ, సుజాత, సుధారాణి, డిఈడి కళాశాల విద్యార్థినిలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వాడల్లో జాలీగా హోలీ సంబరాలు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య ( మేజర్ న్యూస్)-** సింగరేణి కార్మిక వాళ్ళల్లో హోలీ సంబరాలు అంబరా నీ అంటాయి. యువతి యువకులు రంగులు చల్లుకుంటూ ఆటపాటలతో కేరింతల కొడుతూ ఒకరినొకరు ఆలింగను చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నారులతోపాటు మహిళలు మహిళలు పురుషులు అనే తేడా లేకుండా పోలీసు సంబరాలు నిర్వహించుకున్నారు. కొత్తగూడెం, రామవరం, గౌతమ్ పూర్, ధన్బాద్, త్రీ ఇంక్లైన్, ఫోర్ ఇంక్లైన్, రామవరం ప్రాంతాల్లో హోలీ సంబరాలు అంబరానంటాయి. ఈ హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా, అధికారు లు ఉద్యోగులనే వ్యత్యాసం లేకుండా ఒకరికొకరు రంగులు చల్లుకొని శుభాకాంక్షలు తెలుపుకోవడం పలువురిని ఆకట్టుకుంది. మండల పరిధిలోని వివిధ గ్రామాలలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. చిన్న, పెద్ద, ఆడమగ అనేతేడా లేకుండా, కుల మతాల అతీతంగా రంగులు చల్లుకున్నారు . కొన్నిచోట్ల కామ దహనం నిర్వహించారు . అంతేగాక రామవరం లోని పల బస్తీల్లో కూడాపిల్లలు , పెద్దలు వారి వారి ఫ్రెండ్స్ ని కలుసుకొని వారికి రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుతూ ఆనందంగా గడిపారు.





## భద్రాద్రి రాముని పెళ్లి పనులు ప్రారంభం





**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)-** దక్షిణ అయోధ్యగా బాసిల్లిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో సంప్రదాయబద్దంగా కళ్యాణ తలంబ్రాలు తయారీ శ్రీరాముని పెళ్లి పనులు ప్రారంభించారు. భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో గురువారంసంప్రదాయబద్ధంగా డోలోత్సవం, వసంతోత్సవానికి అంకురార్పణకు కొంత ఆలస్యం జరిగిన సంప్రదాయం ప్రకారం ముందుగా గోదావరి నుంచి తీర్థా బిందెనుతీసుకొచ్చి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. హోలీ పౌర్ణమి పురస్కరించుకొని శుక్రవారం భద్రాద్రి రామయ్యకుడోలోత్సవం, వసంతోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈనెల 30 నుంచి శ్రీ విశ్వ వాసు నామ సంవత్సర వసంతపక్ష ప్రయుక్త న వాహినక శ్రీరామనామి తిరు కల్యాణ బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున నేపథ్యంలో ఏప్రిల్ 6న స్వామివారికి కళ్యాణం నిర్వహించనున్నారు. హోలీ పౌర్ణమి పురస్కరించుకొని స్వామివారికి సహస్త్రధారతో స్వామివారిని అలంకరించి ఉయ్యాలలో ఆసీనులను చేసి బాలా ఉత్సవం వసంతోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆస్థాన విద్వాంసులు రామదాసు తూము నరసింహ దాసు కీర్తనలను ఆలపిస్తుండగా నక్షత్ర కుంభకోహారతులను స్వామివారికి ప్రత్యేకంగా సమర్పించారు.ముందుగా ప్రధానాలయంలో ద్రోమూర్తులకు ఆంజనేయ స్వామికి లక్ష్మయ్య తయారమ్మ వారు భక్తులపై వసంతోషా కార్యక్రమానికి స్నేహంగా పసుపు నీళ్లను సెల్లారు దీన్ని వసంతోత్సవంగా చెప్పుకుంటారు. అలాగే సాయంత్రం స్వామివారికి భజ భంత్రిలతో సన్నాయి మేళాల మధ్య అంగరంగ వైభవంగా తిరువీధులు సేవ నిర్వహించారు. ఇదిలా ఉండగా డోల ఉత్సవం వసంతం నిర్వహించిన రోజు ముత్యాల తలంబ్రాలు, పసుపు, కుంకుమలు ముత్తయిదువులతో దంపించి భద్రాది రామయ్యా ను పెళ్లి కుమారుడుగా చేసినట్లు స్థానికులు భావిస్తారు. అలాగే స్వర్ణలక్ష్మీ అమ్మవారికి పూజ భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం శ్రీలక్ష్మి తాయారమ్మ వారి సన్నిధిలో పాల్గొన ఉత్తర ఉత్సవాన్ని పురస్కరించుకొని స్వర్ణలక్ష్మీ అమ్మవారికి స్వామికే శ్రీ లక్ష్మీ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులకు లక్ష్మీ అమ్మవారి వెండి ప్రతిమ లడ్డు పులిహోర ప్రసాదము శ్రీ లక్ష్మీ అమ్మవారి పూజ కుంకుమలు ప్రసాదాలుఅందజేశారు.

## మండలంలో ఘనంగా హోలీ వేడుకలు



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
గ్రామాల్లో సాంప్రదాయ బద్ధంగా హోలీ పండగను ఘనంగా నిర్వహించారు. వసంతోత్సవంగా జరుపుకునే రంగుల పండుగను సంతోషంగా ఆనందంగా చిన్న పెద్ద తేడా లేకుండా మహిళలు హోలీ ఉత్సవాల్లో ఉల్లాసంగా పాల్గొని జరుపుకున్నారు ముఖ్యంగా యువత జోష్ తో హోలీ సంబరాలు మునిగితేలేరు వయసుతో సంబంధం లేకుండా రంగులు పండుగలు నిర్వహించారు బండిపాడు గ్రామంలో యువకులు చిన్నారులు తీన్మార్ డాన్స్ లతో ధూమ్ దాముగా అందరు కలిసి కేకలు కేరింతలతో రంగులు జొల్లుకుంటూ అందరూ ఒకే చోట చేరి హోలీ రంగులు పూసుకుంటూ డీజే పాటలకు స్టెప్పులు వేస్తూ తమ స్నేహితులతో సంబరంగా రంగులవేడుకలు జరుపుతున్నారు....... మండలంలోని పలు గ్రామాల్లో స్థానిక మహిళలు యువకులు రంగులు చల్లుకొని ప్రశాంతమైన వాతావరణం లో పండగ జరుపుకున్నారు

## గ్రంథాలయ సంస్థ ఎన్నికలు ఏకగ్రీవం సూర్య ప్రతినిధి

### ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ ఖమ్మం



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఉద్యోగుల ఫోరమ్ ఎన్నికలు ఏకగ్రీవం కావడం జరిగింది. టీఎన్జీవోస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రా రమేష్ ఎన్నికల అధికారి గా వ్యవహరించారు. జిల్లా గ్రంథాలయ ఫోరమ్ అధ్యక్షులు గా కె వి ఎస్ రాజు కార్యదర్శి గా ఇమామ్ ఇతర నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో లో శుక్రవారం కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాస రావు వారి కార్యవర్గ సభ్యులు లలిత కుమారి, కరణ్ సింగ్ , ఎర్రమల శ్రీనివాసరావు, హెచ్ డబ్ల్యు ఓ ఫోరమ్ అధ్యక్షులు రుక్మారావు, పి ఎస్ జి ఓ ఎస్ నాయకులు జయపాల్, ప్రభాకర చారి తదితరులు పాల్గొని నూతన కార్యవర్గం ని అభినందించారు.

## జగదీశ్వర్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు ఎత్తివేయాలి

**-బీఆర్ఎస్ ముదిగొండ మండల కమిటీ డిమాండ్**
**-ముత్తారం గ్రామంలో అంబేద్కర్ గారి విగ్రహం ఎదుట నిరసన తెలియజేసిన పార్టీ శ్రేణులు**



**ముదిగొండ (ముత్తారం) మార్చి 14**
అసెంబ్లీలో సూర్యాపేట శాసనసభ్యులు మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి పై అసెంబ్లీలో వేసిన సస్పెన్షన్ వేటును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఉదయం ముత్తారం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. శాసనసభలో ప్రశ్నించే గొంతుకు నొక్కడం అ ప్రజాస్వామ్యకమని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి నాయకులు బంకా మల్లయ్య తీవ్రంగా విమర్శించారు ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు వెంటనే అమలు చేయాలని బడ్జెట్లో వివిధ పథకాలకు నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు స్పీకర్ ని కాంగ్రెస్ ప్రభుత్వం అవమానపరుచుకుంటుందని సభ సాంప్రదాయాలు హక్కులు గురించి వివరిస్తున్న సందర్భంలో కాంగ్రెస్ మంత్రులు జోక్యం చేసుకొని రాద్ధాంతం చేయడం సరైనది కాదన్నారు ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వల్లభనేని ప్రభాకర్ రావు మూల శ్రీనివాసరావు నారపంగు కిరణ్ మద్రి ఎల్లారావు తాళ్ల రమేష్ అమర్ గాని రామారావు ఎన్ బాబు నార్పొంగు వెంకటి నాదెండ్ల లక్ష్మయ్య బంకా నాగేశ్వరరావు కుక్కల నాగరాజు ఎల్ గోపి ఎల్ ప్రసాదు నారపొంగు నానయ్య అడప యోహాన్ నారపంగ పుల్లయ్య నార పొంగు ఏసోబు ఎల్ ఉపేందర్ ఇరుకు ప్రశాంత్ నారా పొంగు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

**-రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల తనయుడు యుగేందర్**
**-ప్రజా ప్రభుత్వంతోనే రాష్ట్రం అన్ని రంగాల్లో**





**ఖమ్మం రూరల్ సూర్య న్యూస్ :**
అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయ.డు తుమ్మల యుగేందర్ అన్నారు. మండల పరిధిలోని బారుగూడెం శ్రీ సిటీలో నూతనంగా ఏర్పాటుచేసిన అనన్య మినరల్ వాటర్ ప్లాంట్ ను తుమ్మల యుగేందర్ చేతులమీదుగా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గతప్రభుత్వం కంటే ప్రజాప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తుందని తెలిపారు. రైతులకు ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ అందించి అన్నదాతకు అండగానిలిచిన ప్రభుత్వం ప్రజాప్రభుత్వమే అన్నారు. గత ప్రభుత్వం చేయలని విదంగా అరలైన ప్రతి పేదవాడికి ఇళ్ళు, ఇంటి స్థలం అందించడం జరుగుతుందన్నారు. అనంతరం ప్రజలకు అతి తక్కువ ధరకే మినరల్ వాటర్ అందిస్తున్న అనన్య మినరల్ వాటర్ప్లాంట్ యజమాని కాకాని యశంత్ చౌదరి, దివ్య శ్రీ దంపతులను యుగేందర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సిటీ చైర్మన్ గరికపాటి వెంకట్రావు, డైరెక్టర్గరికపాటి విజయ్, జ్యోతి దంపతులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు తమ్మినేని నవీన్,విజయ్ రెడ్డి, నాగండ్ల దాసయ్య, భార్గవ్, రాజేష్, నరేష్, దావూద్, రవి పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టుపై ఇరువురు మంత్రుల భేటీ



**సూర్య ప్రతినిధి ఖమ్మం**
రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రితుమ్మల నాగేశ్వరరావు నీటిపారుదల శాఖ ఉత్తమ్ కుమార్ రెడ్డి తో సీతారామ ప్రాజెక్ట్ మిగిలిన పనులపై భేటీ అయ్యారు. ఈ సమావేశంలో సత్తుపల్లి ట్రంక్, సీతారామ ప్రాజెక్ట్ పురోగతి, భూసేకరణ, ఖర్చు, నాణ్యత మరియు భవిష్యత్ ప్రణాళికలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రస్తుతం సత్తుపల్లి ట్రంక్ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో, మిగిలిన పనుల పురోగతిని సమీక్షిస్తూ, ప్రాజెక్ట్ నాణ్యత, ఖర్చుల సమీక్ష, పని వేగం తదితర అంశాలను విశ్లేషించారు.

**మంత్రుల ఆదేశాలు:**
1.సత్తుపల్లి ట్రంక్ పనులను ఈ సంవత్సరంలోపు పూర్తి చేయాలి. 2.పంప్ హౌస్ – 4 నిర్మాణాన్ని కూడా ఈ ఏడాదిలో పూర్తి చేయాలి. 3.భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఖమ్మం, కొత్తగూడెం జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. 4.పని నాణ్యత, ఖర్చు నియంత్రణ, పనుల సమయపాలనపై అధికారులు, కాంట్రాక్టర్లు మరియు సంబంధిత శాఖలు ప్రత్యేక దృష్టి పెట్టాలి. 5. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమీక్షించి, పనులను మరింత వేగవంతం చేయాలి. 6. ప్రాజెక్ట్ పనుల్లో ఏదైనా సమస్యలు ఎదురైతే వెంటనే సమాచారం అందించాలి. సీతమ్మ సాగర్ బ్యారేజీ నిర్మాణం రాబోయే మూడు సంవత్సరాలలో బ్యారేజీ నిర్మాణం పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ బ్యారేజీ ద్వారా 500 ఏం డబ్ల్యు – 600 ఎండబ్ల్యు విద్యుత్ ఉత్పత్తి సాధ్యమవుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గోదావరి జలాలతో సస్య శ్యామలం చేసే సీతారామ ప్రాజెక్ట్ రానున్న రోజుల్లో కీలకం కానుందని మంత్రి తుమ్మల స్పష్టం చేసారు. భవిష్యత్ లో కృష్ణా జలాలు ఇబ్బందిగా మారితే సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు స్థిరీకరణ కు సీతారామ ప్రాజెక్ట్ జీవధార గా నిలుస్తుందని , జూలూరు పాడు టన్నెల్ పూర్తయితే పాలేరు రిజర్వాయర్ కు గోదావరి నీళ్ళు చేరితే భవిష్యత్ లో ఉమ్మడి నల్గొండ జిల్లాకు సీతారామ వర ప్రదాయని గా మారుతుందని మంత్రి తుమ్మల ఉత్తమ్ కు వివరించారు. ఇరువురు మంత్రులు దీర్ఘ కాలిక ప్రయోజనాల కోసం రైతాంగం మేలు కోసం సాగు నీటికి బాటలు వేసే పనులు పై కీలక విషయాలు చర్చించినట్లు మంత్రులు తుమ్మల ఉత్తమ్ తెలిపారు..

## వైభవంగా శ్రీ తిరుపతమ్మ,గోపయ్య స్వామి కల్యాణం..

**-తరలివచ్చి కనులారా తిలకించిన వందలాది మంది భక్తులు..**



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**
మండలంలోని ధర్మ తండా సమీపంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల కల్యాణం వైభవంగా జరిగింది. ప్రతి ఏడాది పాల్గుణ మాసంలో వచ్చే పౌర్ణమి రోజున దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ తిరుపతమ్మ– గోపయ్య స్వామి కల్యాణం వేడుకలను ఘనంగా నిర్వహిస్తుంటారు. అందులో భాగంగానే ఈ ఏడాది పౌర్ణమి రోజున శ్రీ తిరుపతమ్మ గోపయ్య స్వామి కల్యాణ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు చిలకమర్రి స్వామినాథ్ వారి బృందం రంగబాలాజీ, సందీప్ స్వామి, కోయిల ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో కల్యాణం జరిపించారు. ముందుగా గణపతి పూజ, గౌరీ పూజ చేసిన అర్చకులు జిలకర బెల్లం అనంతరం స్వామివారికి కల్యాణ నిర్వహించారు. పదుల సంఖ్యలో దంపతులు పీఠలపై కుర్చోని స్వామి వారి కల్యాణం జరిపించారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామములోని భక్తులు మాజీ సర్పంచ్ పింపులి బిక్షం దంపతులు మరియు తండా లోని ప్రజలు దేవాలయ కమిటీ నెంబర్లు పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ జరగకుండా చర్యలు తీసుకున్నారు. ఎండలు మండుతున్నందున మంచి నీటి సౌకర్యం తో పాటు భారీగా టెంట్లు వేశారు. కల్యాణం అనంతరం గిరిజనులు నృత్యాలు చేశారు. భక్తి పాటలకు డ్యాన్స్ లు వేశారు. ఈ కార్యక్రమంలో కల్యాణ నిర్వాహకులు వడ్డియా లచ్చిరాం, జర్పుల వీరన్న, జర్పుల భద్రు, చెరుకుపల్లి వీరయ్య, జర్పుల బీక్యా, జర్పుల భద్రు, కిరణ్మయి, జర్పుల కృష్ణ–గోజీ, జర్పుల ధర్మ–సరిత, జర్పుల బిక్కుం– ప్రమీళా, వస్తాయా శంకర్– అరుణ, కొమ్ము మల్లయ్య–వీరమ్మ దంపతులు పీఠలపై కుర్చున్నారు. జర్పుల బిక్కుం, జర్పుల ధర్మ కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు.

# ముస్లింలకు ఈద్గా స్థలం కేటాయించాలి

## -వైరాముస్లీం పెద్దలు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు వినతిపత్రం అందజేత



**వైరాసూర్యమేజర్ న్యూస్ః**

వైరా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మి ల్ ఖాన్ కు వినతిపత్రం అందించారు. తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎండార్స్ చేసిన లెటర్ ను కలెక్టర్ కు అందించారు వైరాలో ముస్లింల కొరకు నిజాం కాలంలో (స్మశాన వాటిక) ఈద్గా పండుగ లకు ప్రార్థన చేసుకోవ డానికి ఐదుఎకరాల స్థలం కేటాయించారని 1975 సంవత్సరంలో ముస్లిం ల జనాభా తక్కువ గా ఉండటం వలన అప్పటి జిల్లా కలెక్టర్ పార్థసారధి స్మశానవాటిక స్థలాన్ని ఫిషరీస్ కాలనీకి ఇచ్చారని వినతి పత్రంలో పేర్కొన్నారు. వైరా మున్సిపాలిటీగా ఏర్పడినందున, అదేవిధంగా ముస్లిం జనాభా కూడా పెరిగింది కావునా ఈద్గా పండు గలకు ప్రార్థన స్థలం లేక ఇబ్బందులు పడుతున్నామని జిల్లా కలెక్టర్ అయిన తమరు దరఖాస్తు ను పరిశీలించి స్థలం కేటాయించాలని విన్నవి ంచారు కలెక్టర్ సానుకూలంగా స్పందించి పరిశీలిస్తానని స్థానితహ సీల్దార్కుఫార్వర్డ్ చేసినారనిమసీద్ కమిటీ పెద్దలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ సొందు సాహెబ్, సయ్యద్ అన్వర్, మసీదు కమిటీ అధ్యక్షులు షేక్ రసూల్, షేక్ మీరా, షేక్ మీరా(కొండా) షేక్ రహిమాన్, గౌసుద్దీన్, సయ్యద్ అతావుల్లా, షేక్ గౌస్, రఫీ, తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ కార్మికుల బకాయిలు తక్షణమే చెల్లించాలి

## -సిపిఐ పట్టణ కార్యదర్శి బెజవాడ రవిబాబు,





**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

మధిర మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికుల, అవుట్సోర్సింగ్ ఉద్యోగస్తుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి బెజవాడ రవిబాబు, ఏఐటీయూసీ మధిర డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం మధిర మున్సిపల్ కార్మికులతో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడు తూమధిర మున్సిపాలిటీ లో పనిచేసే కార్మికులకు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు గత పాలక వర్గం గతంలో ఇక్కడ పనిచేసిన కమిషనర్ నిర్లక్ష్యం వలన కార్మికులకు పీ ఎఫ్, ఈ ఎస్ ఐ బకాయిలు కట్టకపోవడం వలన కార్మికులు తీవ్రంగా నష్టపోయినారని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రస్తుత కమిషనర్ అయినా కార్మికుల ఆవేదన అర్థం చేసుకొని పెండింగలోఉన్న జీతాలు, ఇతర బకాయిల్ని మార్చి నెలాఖరువరకు చెల్లించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో 15మందితో నూతన కమిటీని కార్మికులు ఎన్నుకొన్నారు. అందులో గౌరవ అధ్యక్షులు గా బెజవాడ రవి,అధ్యక్షులు గా చటారీ నాగేంద్రం, కార్యదర్శి గా పుల్లూరి నరేష్, కోశాధికారిగా తగరం బాబు,కార్యవర్గ సభ్యులుగా జి గోవర్ధనరెడ్డి, జి సుందర్రావు,జి బాబు, ఆర్ మార్తమ్మ, జి మార్తమ్మ లను ఎన్నుకున్నారు.

# ఆదుకోండి... ఎవరెస్ట్ అధిరోహిస్తా....

## -ప్రతిభకు ఆర్థిక పరిస్థితి అడ్డంకి కారాదు

## -పర్వతారోహకుడి ఆర్థిక సహాయం కోసం అభ్యర్థన








**పెనుబల్లి -సూర్య మేజర్ న్యూస్:**

పెనుబల్లి మండలం వీఎం బంజర్ కు చెందిన బర్మవత్ మోతి కుమార్ పర్వత అధిరోహకుడు ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తున్నాడు. మోతి కుమార్ ఇప్పటికే కిలిమంజారో, ఎల్బ్రస్ శిఖరాలను అధిరోహించాడు. ప్రపంచంలోనే ఎత్తైన శిఖరం హిమాలయ పర్వత శ్రేణులోని ఎవరెస్ట్ పర్వత శిఖరం అధిరోహించడానికి ఎంపికయ్యాడు. మోతి కుమార్ జీవిత లక్ష్మమైన మౌంట్ ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించడానికి ఆర్థిక పరిస్థిస్తులు అడ్డంకిగా మారాయి. అనుమతి రుసుము రూ. 44 లక్షలు చెల్లించవలసి ఉంటుంది. నిరుపేదైనా మోతి కుమార్ తల్లిదండ్రులు తోపుడు బండి పై పండ్లు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు., కనీసం ఉండడానికి ఇల్లు లేని దీన పరిస్థితిలో ఆర్థిక సహాయం కోసం అభ్యర్థిస్తున్నాడు. ప్రతిభావంతుడైన అధిరోహకుడికి మద్దతు ఇవ్వడానికి అతని జీవిత కలను సాధించి తెలంగాణ రాష్ట్రానికి ఖ్యాతిని ప్రపంచ దేశాలల్లో మరింత పెంచే ప్రయత్నంలో ఆర్థిక సాయం అందించి ఆదుకుంటే ఎవరెస్టు ని అధిరోహిస్తానని ధీమా వ్యక్తం చేస్తున్నాడు. ఎవరెస్టు శిఖరం అధిరోహణ మోతికుమార్ జీవితాన్ని మార్చడమే కాక, తెలంగాణ, మన దేశానికి గౌరవం తెస్తుంది. దయచేసి మోతికుమార్ మౌంట్ ఎవరెస్ట్ శిఖరాన్ని ముద్దాడేందుకు సహకరించండని బార్మావత్ మోతికుమార్ దాతలను వేడుకుంటున్నాడు.

# అనారోగ్యంతో యువతి మృతి



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ మార్చి 14. :**

మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన జెర్రిపోతుల కరుణ (20) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఖమ్మంలో గల ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ తెల్లవారు జామున సుమారుగా 5 గంటల సమయంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు మృతురాలి భౌతికకాయాన్ని తన సొంత గ్రామం అయినటువంటి తాళ్లూరు వెంకటాపురానికి అంబులెన్స్ సహాయంతో తీసుకొస్తున్నారని వారు తెలిపారు

# మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచండి



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 14 :**

మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .కల్లూరు లోని శుక్రవారం మధ్యాహ్న భోజనం పథకం ఏజెన్సీ కార్మికుల సమావేశం జరిగింది .ఈ సమావేశంలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచాలని పెంచిన కోడిగుడ్డు ధర సరిపోదని మెనూ చార్జీలు పెంచాలని మధ్యాహ్న భోజనం పథకం పై రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఐఏఎస్ ఆకునూరి మురళి ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకం స్థితిగతులపై రాష్ట్రవ్యాప్తంగా అధ్యయనానికి కమిటీ వేసిందని నేటి వరకు ఆ కమిటీ నివేదిక లో వేతనం పెంపుదల లేదని అది పద్ధతి కాదని ప్రతి విద్యార్థికి 25 రూపాయలు మెనూ చార్జీ పెంచాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ నెలవారి వేతనం 10000 ఇస్తానన్న హామీని తక్షణమే ఈ బడ్జెట్ లో పెట్టి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత బడ్జెట్లో మధ్యాహ్న భోజన పథకానికి 300 కోట్లు బడ్జెట్ కేటాయించాలని కనీస వేతనాన్ని అమలు చేయాలని కార్మికులందరికీ ఉద్యోగ భద్రత ,ఏకరూప దుస్తులు అందించాలని గుర్తింపు కార్డు ,పిఎఫ్, ఈఎస్ఐ, బీమా సౌకర్యాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు మధ్యాహ్న భోజన కార్మికులు ఖమ్మంపాటి అప్పమ్మ, కళావతి, పుల్లమ్మ, లతోపాటు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.,

# బైక్ ని ఢీ కోట్టిన కారు

## -వృద్ధుడికి తీవ్ర గాయాలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలంలో జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. పెనుబల్లి మండలం బయ్యనగూడెం గ్రామం వద్ద ఎన్టీఆర్ జిల్లా తిరువూరు పట్టణానికి చెందిన చెరుకూరి పూర్ణచంద్రరావు తిరువూరు నుండి బయ్యనగూడెం గ్రామానికి బైక్ పై వెళుతున్న క్రమంలో జాతీయ రహదారి నుండి బయ్యనగూడెం గ్రామంలోకి వెళుతూ ఉండగా చింతూరు నుండి క విజయవాడ వైపు వెళుతున్న కారు ఢీకొనడంతో గాయాలయ్యాయి. తక్షణమే స్పందించిన స్థానికులు హుటాహుటిన పెనుబల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించారు.

# మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ని సస్పెండ్ చేయడం అనాగరిక చర్య

## - ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడితే అక్రమ అరెస్టులా..?, - టీబీజీకేఎస్ నేత ఎస్ రంగనాథ్

**ఇల్లందు సూర్య( మేజర్ న్యూస్)–**

శాసనసభ సమావేశాల నుంచి మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే గుంట కండ్ల జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయడం అనాగరిక చర్య అని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సహాయ కార్యదర్శి ఎస్. రంగనాథ్ అన్నారు. మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు మాజీ జిల్లా అధ్యక్షులు దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో జగదంబ సెంటర్ లో రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి మొండి వైఖరిని నిరసిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహన కార్యక్రమాన్ని చేపట్టగా పోలీసులు భగ్నం చేశారని అన్నారు. ఈ నేపథ్యంలో దిండిగాల రాజేందర్,ఉద్యమ నాయకులు మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ అజ్మీర బావ్ సింగ్ నాయక్, ఆదూరి రవి ని పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగిందనీ పేర్కొన్నారు. ఒక గొంతు నొక్కినంత మాత్రాన పోరాటమాగదని ప్రభుత్వ వైఫల్యాలపై ఇటు మా ఎమ్మెల్యేలు సభలో పార్టీ శ్రేణులమైన మేము బయట ఎక్కడ ఎప్పటికప్పుడు నిలదీస్తూనే ఉంటామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి ఆదేశాలతోనే ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి గారి సస్పెన్షన్ జరిగిందని రాబోయే కాలంలో ప్రజా కోర్టులో కాంగ్రెస్ పార్టీకి శిక్ష తప్పదని రంగనాథ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సిలివేరి సత్యనారాయణ, సోషల్ మీడియా , యూత్ విభాగం ఎంటెక్ మహేందర్ , కాసాని హరిప్రసాద్ , లలిత్ పాసి ,సత్తాల హరికృష్ణ, మండల నాయకులు సురేష్, పట్టణ కమిటీ చాంద్ పాషా, నారపాక వసంత, మునిగంటి శివ, ఇమ్రాన్, పాల్గొన్నారు.

# కారల్ మార్క్స్ 142వ వర్ధంతికి ఘనంగా నివాళులర్పించిన ఇల్లందు సిపిఎం

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–**

ప్రపంచ గతినే మార్చిన కారల్ మార్క్స్ 142వ వర్ధంతికి ఇల్లందు సిపిఎం పార్టీ శుక్రవారం ఘనంగా నివాళులర్పించింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబీ మాట్లాడుతూ ఈ వ్యవస్థలో దోపిడీని అరికట్టే సిద్ధాంతాన్ని రూపొందించి ప్రపంచ గతినే మార్చిన మహా యోధుడు, తత్త్వవేత్త, కారల్ మార్క్స్ అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబి అన్నారు. సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కారల్ మార్క్స్ 142 వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ మార్క్స్ 1883 మార్చి 14 న మరణించ్చారని సుప్రసిద్ధ మేధావి, మార్క్సిస్ట్ సిద్ధాంతాన్ని ప్రపంచానికి కారల్ మార్క్స్ అందించారని తెలిపారు. ప్రపంచంలో సుధీర్ఘకాలంగా జరుగుతున్నటువంటి అనేక సంఘర్షణలను, ఉద్యమాలను అన్నింటినీ అధ్యయనం చేసి, ఆర్థిక దోపిడీకి సంబంధించి నటువంటి అంశం మీద కారల్ మార్క్స్ ఒక నూతన సిద్ధాంతాన్ని రూపొందించాడన్నారు. ఆయన రాసినటువంటి కాపిటల్ గ్రంథం ప్రపంచంలో మానవజాతి గతిని మార్చేసినటు వంటి కీలకమైనటువంటి గ్రంథమని, ఇప్పటి వరకు ప్రపంచంలో జరి గిన



సంఘర్షణలు అన్నీ వర్గ సంఘర్షణలు అని, దోపిడీ చేసేవారికి, దోపిడీకి గురి అవుతున్నంటువంటి వారికి మధ్య జరుగు తున్నటువంటి ఘర్షణలను నిర్వచించి పెట్టుబడిదారి వ్యవస్థకు చరమగీతం పాడి ప్రపంచ వ్యాప్తంగా యావన్మంది ప్రజలు సుఖ,శాంతులతో వర్గాలు లేని, దోపిడీ లేని ఒక నూతన సామాజిక వ్యవస్థను రూ పొందించాలని కారల్ మార్క్స్ పిలుపునిచ్చారని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కార్యదర్శి ఆలేటి కిరణ్, తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు, ఆలేటి సంధ్య, మునుగంటి లక్ష్మి, మాదారపు వెంకటేశ్వర్లు, వజ్జ సురేష్, సంతోష, కౌసల్య, తదితరులు పాల్గొన్నారు.

---

# నెమలి జాతరకు ప్రత్యేక బస్సులు..

## -ప్రయాణికులకు ఉచిత మంచినీటి సౌకర్యం ఏర్పాటు..

## -మండలంలో మూడు గ్రామాల కేంద్రంగా బస్సు సౌకర్యం..

**వైరా,టౌన్(సూర్య న్యూస్):– మార్చి 13**

నెమలిలో శ్రీ ప్రసిద్ధగాంచిన వేణుగోపాలస్వామి పుణ్యక్షేత్రం వద్ద నిర్వహించే జాతరకు భక్తులకు సౌకర్యవంతంగా ఉండేందుకు గాను ఆర్టీసీ మదిరి డిపో ప్రత్యేక బస్సులను నడుపుతున్నామని మధిర డిపో ట్రాఫిక్ ఇంచార్జి మధిర గాదే రాంరెడ్డి, స్టేషన్ మేనేజర్ బి వెంకటేశ్వర్లు తెలిపారు.. వైరా మండల పరిధిలోని గండగల పాడు మీదుగా లక్ష్మీపురం సిరిపురం మీదుగా నెమలి జాతరకు ఒక బస్ సర్వీసును,అదేవిధంగా రెబ్బవరం నుండి గన్నవరం మీదుగా మరొకటి, స్టేజి పినపాక నుండి మూడు బస్సుల సర్వీసులను నడుపుతున్నారు ఆధార్ కార్డు ప్రామాణికంగా మహిళలకు ఉచితంగా సర్వీస్నందిస్తున్నామన్నారు.ఫుల్ టికెట్ చార్జీ 50 రూపాయలు సగం చార్జి 30 రూపాయలుగా నిర్వహించి ఈ సర్వీస్ లను అందిస్తున్నామని, జాతరకు ఉదయం ఏడు గంటల నుంచి ఈ ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతున్నామని తెలిపారు.,పుణ్యక్షేత్రంలో కళ్యాణ మహోత్సవం పూర్తయ్యేంతవరకు ఈ సర్వీసులను కొనసాగుతాయని అన్నారు



అదేవిధంగా ప్రయాణికులకు ఉచితంగా మంచినీటి సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు, మొత్తం ఏడుగురు మదిర డిపో ఆర్టీసీ ఉద్యోగులు జాతర విధులు నిర్వహిస్తున్నట్లు, సురక్షితంగా ప్రయాణం సాగించేందుకు ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని వారు కోరారు.

# ఏకులపోతమ్మ తల్లి ని దర్శించుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –**



మండల పరిధిలోని మొద్దుల గూడెం గ్రామ క్రాస్ రోడ్డు వద్ద వెలసిన ఏకులపోతమ్మ తల్లి తిరు నాళ్ల మహోత్సవం శుక్రవారం ఘనంగా ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఏకులపోతమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఏకులపోతమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డా భాస్కరరావు ను, ఆలయ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, గ్రామ పెద్దలు బచ్చు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా బాలాజీ బ్రహ్మోత్సవాలు...

## –వైభవంగా ఎదుర్కోలు ఉత్సవం..

## –స్వామివారి కల్యాణానికి ఏర్పాట్లు..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**



మండల కేంద్రంలోని ప్రముఖ వైష్ణవాలయం కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు దేవాదాయ ధర్మాదాయ శాఖ కొత్తగూడెం డివిజనల్ ఇన్స్పెక్టర్ బెల్ సింగ్ పర్యవేక్షణలో అట్టహాసంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం నాడు సుప్రభాత సేవ, ఆరాధన, నిత్య పూర్ణాహుతి, బలిహరణము, నివేదన, తీర్థ ప్రసాద గోష్టి నిర్వహించారు. రాత్రి 10 గంటలకు నిర్వహించే స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవానికి గాను గ్రామములోని మహిళా భక్తులతో పసుపుకొట్టు, తలంబ్రాల బియ్యాన్ని సిద్ధం చేశారు. సాయంత్రం గజ వాహన సేవ, పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామికి ఎదుర్కోలు ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎదుర్కోలు ఉత్సవ ప్రాముఖ్యతను వివరించి, స్వామివారిని కళ్యాణ మహోత్సవానికి మండపానికి తీసుకువెళ్లారు.

# మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**వైరాసూర్యమేజర్ న్యూస్:**



వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో లయన్ నంబూరి రామారావు పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం 13 వార్డులోని ఎండిఓ ఆఫీస్ దగ్గర ఉన్న కాలనీవాసులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ మా అన్న కీర్తిశేషులు నంబూరు మధు స్ఫూర్తితో లయన్స్ క్లబ్ లో చేరానని తద్వారా క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు అందించానని ఈ సందర్భంగా పేర్కొన్నారు అనంతరం నంబూరి రామారావు పుట్టినరోజు పురస్కరించుకొని లయన్స్ సభ్యులందరూ కేక్ కట్ చేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు జిల్లా కమిటీ సభ్యులు వై బుచ్చి రామారావు మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు లయన్స్ సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్ రంగా సత్యనారాయణ కొమిరిశెట్టి శ్రీధర్ నల్లమోతు లక్ష్మీనారాయణ రాయపూడి నారాయణరావు మాదినేని లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం 15 మార్చి 2025

## పలు కుటుంబాలను పరామర్శించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

పండితాపురం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు కొండాయిగూడెం %ుూబాజూ% చైర్మన్ ధనియాకుల హనుమంతరావు తండ్రిగారైన వీరయ్య గారు ఇటీవల మృతి చెందగా ఈరోజు వారి స్వ గృహములో మన ప్రియతమ నాయకులు గౌరవ శాసనసభ్యులు శ్రీ కోరం కోరం కనకయ్య గారు, వీరయ్య గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచి మనో ధైర్యం కల్పించారు అనంతరం ఇల్లందుమాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగులోతు సక్కుబాయి కుటుంబాన్ని పరామర్శించి , ఇటీవల మృతి చెందిన వారి భర్త గారు అయిన టా క్రియ చిత్రపటానికి పుష్పాంజలు ఘటించి, కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తపరిచి, మనోధైర్యం కల్పించి కాంగ్రెస్ పార్టీ అండదండలు ఎప్పటికీ ఉంటాయని, వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు, అనంతరం ఇటీవల మృతి చెందిన అంబడిపూడి వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచి , మనోధైర్యం కల్పించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్ చౌదరి, ఎస్.కె ఫతేమహమ్మద్ సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జలపూడి రాంబాబు, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, మండల యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దొడ్ల వేణు, మండల మహిళా అధ్యక్షురాలు దారావత్ అనురాధ, మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య, నాయకులు బానోతు నరసింహ నాయక్, దేవుండ్ల రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు దిండిగల్ శబరి నాథ్, తోటకూరి భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఏనుగు సత్యంబాబు జన్మదిన వేడుకలు

### –ముఖ్య అతిధిగా తుమ్మల యుగంధర్

**కల్లూరు, మార్చి 14(సూర్య న్యూస్):** మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యం బాబు జన్మదిన వేడుకలు కల్లూరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ ముఖ్యఅధితిగా పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏనుగు సత్యం బాబు తుమ్మల యుగంధర్ ని శాలువా తో సత్కరించారు. తన పుట్టినరోజు సందర్భంగా సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ని మర్యాదపూర్వం కలిశారు .ఈ సందర్భంగా సత్యం బాబుకి డాక్టర్ మట్ట దయానంద్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ దేవి ప్రభాకర్ చౌదరి,లక్కినేని కృష్ణ,యాకూబ్ ఆలీ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు,పాప బత్తిని నగేష్,కె వి ఆర్,బత్తుల రాము,రాజా పెద్దబోయిన శ్రీనివాసరావు,యాసా శ్రీకాంత్, నోటి కృష్ణా రెడ్డి,శివకుమార్ నాయక్, తోట సుబ్బారావు,మట్టా రామకృష్ణ,భైర్ల కాంతారావు,బొల్లేపోగు రవి,పొన్నూరు వెంకటేశ్వరావు,కొర్ర నరసింహారావు,పసుపులేటి శ్రీనివాస రావు,రాచబోయిన శ్రీను,వంశీ నాయక్,భానోత్ పంతులు,కంభంపాటి పుల్లాచారి,నరుకుళ్ల సురేష్, ఉబ్బన రాంబాబు,మండల నాయుకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# శాసన సభలో ఇచ్చిన మాట నెరవేర్చాలి

### –2వ రోజుకు చేరిన నిరవధిక నిరాహార దీక్ష
### – సంఘీభావం తెలిపిన ఎం జే ఎఫ్ నాయకులు



**కల్లూరు మార్చి13(సూర్య న్యూస్):**

సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే ఆగస్టు1, 2024న నిండు శాసనసభలో ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని ఎం.జె.ఎఫ్ నాయకులు ఖమ్మంపాటి మల్లేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద మాదకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత వచ్చేంతవరకు గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 లతోపాటు అన్ని రకాల ఉద్యోగాలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు ఎలాంటి ఉద్యోగ నియామకాలు చేపట్టకూడదని ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు అయ్యేంతవరకు నియామకాలు నిలుపుదల చేయాలంటూ ఎం జె ఎఫ్ ఎమ్మార్పీఎస్ నాయకులు,కార్యకర్తలు డిమాండ్ చేసారు. పట్టణంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు చేస్తున్న నిరాహార దీక్ష రెండవ వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎం జె ఎఫ్ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు శాసనసభలో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత చేస్తానని, దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిగా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తానని మాట ఇచ్చి నేడు వర్గీకరణ ఊసే లేకుండా గ్రూప్స్ ఫలితాలు విడుదల చేయటం సరికాదని అన్నారు. ఏబీసీడీ వర్గీకరణ చేసి అసెంబ్లీలో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు. ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు ఎం జె ఎఫ్ సభ్యులు సంఘీభావం తెలిపారు. ఎస్సీ వర్గాలను పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు బొక్కా వెంకటేశ్వరరావు, బొల్లె పోగు కృష్ణ, మాజీ ఎంపీటీసీ ఖమ్మంపాటి పుల్లారావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఇనపనూరి వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి నాగేశ్వరరావు,చేరుకుమల్లి శేఖర్,వేల్పుల వరదయ్య,కిన్నెర యాకూబ్, ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు,నందిగామ ప్రసాద్ ఎం జె ఎఫ్ నాయకులు దాసరి డేవిడ్ రాజ్, తాళ్లూరు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

---

# అసెంబ్లీలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి - కొలికపోగు

### - 4 వ రోజు కొనసాగిన నిరాహార దీక్ష , - సంఘీభావం తెలిపిన బిజెపి మండల పార్టీ



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

శాసనసభ సాక్షిగా ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని ఎంఎస్పి జాతీయ నాయకులు కొలిక పోగు వెంకటేశ్వరావు విజ్ఞప్తి చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద మాదకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత వచ్చేంతవరకు గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 లతోపాటు అన్ని రకాల ఉద్యోగాలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు ఎలాంటి ఉద్యోగ నియామకాలు చేపట్టకూడదని ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు అయ్యేంతవరకు నియామకాలు నిలుపుదల చేయాలంటూ ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేసారు. పెనుబల్లి మండలం వియం బంజర్ రింగ్ సెంటర్ లోని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు చేస్తున్న నిరాహార దీక్ష 4 వ రోజుకు చేరుకుంది.
ఈ సందర్భంగా ఎంఎస్పి సీనియర్ జాతీయ నాయకులు కొలికపోగు వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు శాసనసభలో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత చేస్తానని దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిగా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తానని మాట ఇచ్చి నేడు వర్గీకరణ ఊసే లేకుండా గ్రూప్స్ ఫలితాలు విడుదల చేయటం సరికాదని అన్నారు. ఏబీసీడీ వర్గీకరణ చేసి అసెంబ్లీలో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు. ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు బిజెపి పార్టీ మండల కమిటీ సభ్యులు మద్దతు పలికారని అన్నారు. ఎస్సీ వర్గాలను పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఖమ్మం జిల్లా నాయకులు జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు మాదిగ, కోట ప్రసాద్ మాదిగ,గడ్డం కన్నయ్య మాదిగ,మరకాల మధు మాదిగ, కొలికపోగు అంజయ్య మాదిగ, బిజెపి మండల అధ్యక్షులు బుర్ర నరసింహారావు, పేర్ల మహేష్, కోట శ్రీమంతుడు, నూనె గాంధీ, మరకాల వెంకటేశ్వరరావు మాదిగ, తుంగా వెంకటేశ్వరరావు మాదిగ, మరకాల ఆనందరావు మాదిగ, కొలికపోగు ప్రభు మాదిగ, సింగిశాల కృష్ణ మాదిగ, కన్నెపోగు తిరపతయ్య మాదిగ, మంచాల బ్రహ్మయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు,,,

# మారుమూల గ్రామంలో వికసించిన విద్యా కుసుమాలు

### – అన్నదమ్ములు ఇరువురు సరస్వతి పుత్రులు

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

మార్బుల్ గ్రామంలో వికసించిన విద్య కుసుమాలు ఒకటి కాదు రెండు కాదు ఏకంగా గ్రూప్స్ లో తమ సత్తా చాటారు. గ్రామానికి తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చారు. వారు రాసిన ప్రతి ఉద్యోగ పరీక్షల్లో విజయం సాధిస్తూ వచ్చారు ఎంతోమందికి సాధ్యంకాని ఉద్యోగాలు సాధించారు వివరాలు ఇలా ఉన్నాయి. మండలం లోని గోవింద్రాల బంజర గ్రామానికి చెందిన గంగారపు సత్యనారాయణ జ్యోతి దంపతుల కుమారులు పెద్ద కుమారుడు సాయి కృష్ణ నాయుడు గతంలో రంగారెడ్డి జిల్లా కోర్టులో చిన్నపాటి ఉద్యోగం పొందాడు అనంతరం ఖమ్మం డి ఎం హెచ్ ఓ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాన్ని సాధించాడు. అలా పని చేస్తూనే ఇటీవల జరిగిన గ్రూప్ 1 పరీక్షలో 435 మార్కులు సాధించాడు గ్రూప్ 2 పరీక్షలో 898 పొందాడు. గ్రూప్ 3 పరీక్షలో రాష్ట్రస్థాయిలో 578 ర్యాంకు జోన్ స్థాయిలో 67 ర్యాంకు



సాధించాడు. చిన్న కుమారుడు రత్నేశ్వర నాయుడు గతంలో హైకోర్టు లో ఉద్యోగం వస్తే వెళ్ళలేదు ఖమ్మం కమర్షియల్ టాక్స్ ఆఫీస్ లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూనే పోటీ పరీక్షలకు సిద్ధమయ్యాడు. గ్రూప్1 పరీక్షలో 467 మార్కులు గ్రూప్ 2 పరీక్షలు 197 ర్యాంకు గ్రూప్ 3 పరీక్షలు రాష్ట్రాల్లో 27 ర్యాంకు జోన్ స్థాయిలో నాలుగో ర్యాంకు సాధించాడు. ఈ అన్నదమ్ములు రాసిన ప్రతి పరీక్షలో విజయం సాధించారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించడంతో పలువురు ప్రముఖులు వారికి అభినందనలు తెలిపారు.

## వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో అంబరాన్నంటిన హోలీ సంబరాలు

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



వాసవి క్లబ్ లీడర్స్ ఆఫీసర్స్ మరియు అంతర్జాతీయ సీనియర్ ఉపాధ్యక్షులు రేగూరి హనుమంతరావు సంయుక్త ఆధ్వర్యంలో నేలకొండపల్లి లోని కొత్త జనార్దన్ రావు రైస్ మిల్లు ఆవరణలో రంగోలి హోలీ పండగ సంబరాలు స్త్రీ పురుషులు రకరకాల రంగులు చల్లుకుంటూ ఆనందంగా సంతోషిస్తూ ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో వాసవి క్లబ్ స్ ఇంటర్నేషనల్ ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఖమ్మం జిల్లా, శ్రీ కన్యక పరమేశ్వరి వనిత భక్త రామదాసు వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. సంతోషకరమైన కార్యక్రమంలో పాల్గొన్న వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ రేగూరి వాసవి,తెల్లాకుల జయశ్రీ,కొత్త అరుణ,దోసపాటి ఉషారాణి, రీజియన్ చైర్మన్ తెల్లాకుల అశోక్, జోన్ చైర్ పర్సన్ ఉషారాణి, అత్తులూరి నాగలక్ష్మి అధ్యక్షులు కొత్త నవ్య,కొత్త శారద దేవి,భువనగిరి రామశాసయ్య,కొత్త క్రాంతి కిరణ్ ఫాస్ట్ ప్రెసిడెంట్ వల్లభు పరిమళ, దోసపాటి నాగేశ్వరరావు,అరవపల్లి వేణు తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నింటిన హోలీ సంబురాలు



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండలం లోని వివిధ గ్రామాలలో హోలీ సంబరాలు అంబరాన్ని అంటేలా నిర్వహించారు. గ్రామాలలో యువత రంగులు చల్లుకుంటూ...హోలీ పండుగ ను ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు. యువత, చిన్నారులు రహదారుల వెంట రంగుల కేళి ని అత్యంత వైభవంగా జరుపుకున్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు గుండా బ్రహ్మం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా జరిపారు.కొత్త కిరణ్,అర్వపల్లి వేణు, తూములూరి సీతారాములు తదితరులు పాల్గొన్నారు. సింగారెడ్డిపాలెంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సాయినవీన్,బాబి,శ్యామ్, గోపి,మహేష్,జగదీష్, రమేష్,వాసు,రాచకొండ అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగం వైభవంగా ప్రారంభమైన అంకమ్మ జాతర

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



మండలం లోని చెరువుమాధారం గ్రామంలో శ్రీ అంకమ్మ జాతర శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. తొలిరోజు జల బిందెల కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.భక్తి శ్రద్ధల నడుమ అంకమ్మ మాలధారుల ఇరుముళ్ల అమ్మవారి నిధికి ఎక్కుట కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో యువత, చిన్నారులు నృత్యాలు చేస్తూ దేవాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.జాతర ను తిలకించేందుకు చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఈవూరి శ్రీనివాసరెడ్డి,కనమర్లపూడి రాము,తుమ్మా ధనమూర్తి, ఆకుల వెంకటేశ్వర్లు,ఆకుల మల్లేష్,అమరగాని యల్లయ్య,నాగవెల్లి తిరుమలరెడ్డి,గుంజి రవి తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సెలబ్రేషన్స్

ఖమ్మం (సూర్య బ్యూరో):



ఆర్టీవో ఆఫీస్ ఎదురుగా ఉన్న అశోక్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం రామకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ దొడ్డా అరుణ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సెలబ్రేషన్స్ వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రైల్వే ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సిహ అంజలి , 7వ డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ , భాజిని వీరయ్య లు పాల్గొని కేక్ కట్ చేసి మాట్లాడారు . అనుకున్న దాన్ని ఆచరణ పెట్టి ఒక మార్గంలో నడవాలని ఉద్దేశంతో మహిళలందరి ఏకం చేసి ఇంత చక్కటి ప్రోగ్రాం నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు . ఏ ఇంట్లో స్త్రీలు ఉంటారో ఆ ఇంటిని లక్ష్మీదేవి వరిస్తుందని , పురుషులతోపాటు అన్నిట్లో సమానంగా ఉంటూ ఎన్నో కష్టలు దాటుకుని ముందడుగు వేసుకుంటూ కుటుంబం అనే బాధ్యతను మోస్తూ సంసారాన్ని , కుటుంబాన్ని సక దిద్దుకుంటూ మహిళలు ఉంటారు . ఆడవాళ్లగా పుట్టడం దేవుడు మహిళలకు ఇచ్చిన ఒక గొప్ప వరమని , స్త్రీ లేనిదే జననం లేదని , స్త్రీ అంటే ఒక మహాశక్తి అని స్త్రీలకు ఏ అన్యాయం జరిగినా మహిళలందరూ ఏకమై పోరాడాలని అన్నారు . ఈ కార్యక్రమంలో రామకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ సెక్రెటరీ దొడ్డ భవాని , ట్రెజరర్ సోయం శైలజ , సింగర్ కొమరం సాంజిత , పడిగా హైమావతి , కనితి భవాని , విజయ , భరతనాట్ కళాకారుని గొగ్గుల నీలిమ , ప్రొఫెసర్ నరసమ్మ , డాక్టర్ సూరమ్మ , కుర్సం సీతారాములు , అరుణ్ , చంద్రయ్య , వజ్రామారావు , పెనక స్వామి , దొడ్డ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు .

## ప్రపంచ మానవాళి విముక్తికి మార్క్సిజమే మార్గం

**-కారల్ మార్క్స్ 142వ వర్ధంతి సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నానాగేశ్వరరావు**



ఖమ్మం, మార్చి 14, 2025 (శుక్రవారం):

కారల్ మార్క్స్ రచనలలో "కమ్యూనిస్టు ప్రణాళిక, దాస్ క్యాపిటల్, పెట్టుబడి" గ్రంథాలు ప్రపంచ పెట్టుబడిదారులను ఉలిక్కిపడేలా చేసాయని, పెట్టుబడిదారీ విధానానికి మార్క్సిజమే సరైన మార్గమని కారల్ మార్క్స్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. కారల్ మార్క్స్ 142వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం సిపిఎం జిల్లా కార్యాలయం సుందరయ్య భవనంలో జిల్లా కమిటి ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన సభను నిర్వహించటం జరిగింది. ముందుగా కారల్ మార్క్స్ చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కారల్ మార్క్స్ మరణించి నేటికి 142 సంవత్సరాలు అవుతున్నా, ప్రపంచ వ్యాపితంగా మార్క్సిజమే అజేయంగా కొనసాగుతుందని, పెట్టుబడిదారీ విధానాలకు ప్రత్యామ్నాయం కమ్యూనిజమేనని, మార్క్స్ రచనల ద్వారా వాటిని వివిధ దేశాలు అన్వయించుకొని ఆ దేశ పరిస్థితులకు అనుగుణంగా విప్లవాలను జయప్రదం చేసుకొని నేడు అగ్రగామి దేశాలుగా సోషలిస్టు దేశాలు కొనసాగుతున్నాయి. సోషలిజమే ప్రత్యామ్నాయమని మార్క్స్ చెప్పింది రుజువు అవుతుందని అన్నారు. మార్క్స్ రచించిన క్యాపిటల్ గ్రంథంలో శ్రమ దోపిడీని, అదనపు విలువ సృష్టిని విపులంగా వివరించారని అన్నారు. కారల్ మార్క్స్ ప్రపంచంలో జరిగిన పరిణామాలను విశ్లేషించి వర్గ పోరాటాల ద్వారానే విముక్తి కొనసాగుతుందని, వర్గ పోరాటాలే సమస్యలకు పరిష్కారమని, దోపిడీవర్గ విధానాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు మేనిఫెస్టోను రచించి అనేక అంశాలను తెలియజేయటం జరిగిందని అన్నారు. మార్క్సిజాన్ని అన్వయించుకొని మావో, లెనిన్, ఫిడెల్ క్యాస్ట్రో నాయకత్వంలో వారి వారి దేశాలను దోపిడీ శక్తుల నుండి విముక్తి చేసుకున్నారని తెలిపారు. మార్క్సిజం ఆధారంగా ఏర్పడ్డ దేశాలు చైనా, క్యూబా, వియత్నాం, ఉత్తరకొరియా, లావోస్ దేశాలు ఆర్థిక సంక్షోభాలను తట్టుకొని స్థిరంగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. అమెరికా, ఇతర సామ్రాజ్యవాద దేశాలు పెట్టుబడిదారీ విధానాన్ని అవలంభిస్తూ ఆర్థిక సంక్షోభాలలో కూరుకుపోతున్నాయని అన్నారు.భారతదేశంలో అధికారం కొనసాగిస్తున్న బిజెపి %-% ఆరెస్సెస్ విధానాలు అమలు చేస్తూ మతోన్మాద కార్పొరేట్ శక్తుల పాలన కొనసాగిస్తుందని, ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ 1%గా వున్న కార్పొరేట్ శక్తుల చేతుల్లో 56% దేశ సంపదను దోచి పెడుతుందని, మరోవైపు కీలకరంగ పరిశ్రమలను పెట్టుబడిదారులకు ధారాదత్తం చేస్తుందని, దీని ఫలితంగా దేశ ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో కూరుకుపోతుందని, ఈ విధానాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు పోరాడాలని, సోషలిస్టు వ్యవస్థే ప్రజలందరి సమస్యల పరిష్కారానికి మూలమని, ఆ సోషలిస్టు వ్యవస్థ సాధన కోసం ప్రతి ఒక్కరూ పోరాడాలని, దేశంలో వున్న మేధావులు, లౌకిక ప్రజాతంత్ర, అభ్యుదయవాదులు పోరాటాల్లో భాగస్వాములు కావాలని నున్నా నాగేశ్వరరావు కోరారు. దేశంలో మతతత్వానికి వ్యతిరేకంగా, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాటంలో పాల్గొనటమే మార్క్స్‌కు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్, మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, జిల్లా కమిటి సభ్యులు మెరుగు సత్యనారాయణ, నవీన్‌రెడ్డి, మెరుగు రమణ జిల్లా నాయకులు ఆర్.ప్రకాష్, బందారు యాకయ్య, నర్రా రమేష్, ఎకడమిక్ జిల్లా బాధ్యులు బోడపట్ల రవీందర్, 3 టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాస్, సదానందం, నామా లక్ష్మీనారాయణ, విప్లవ్ కుమార్, పుల్లారావు, పగడాల నాగేశ్వరరావు, వీరారెడ్డి పాల్గొన్నారు.

## వైరాలో మూడో రోజుకు చేరుకున్న రిలే దీక్షలు

**- మూడో రోజు దీక్ష శిబిరాన్ని ప్రారంభించిన మున్సిపాలిటీ వైస్ చైర్మన్**



వైరా టౌన్ (సూర్య న్యూస్):-

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే అంతవరకు ఎలాంటి ప్రభుత్వ నియామకాలు చేపట్టవద్దని ప్రభుత్వ ఫలితాలను వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం వైరా మండల కేంద్రంలో రింగ్ రోడ్డు సెంటర్ నందు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మూడో రోజుకు నిరసన కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.ఈ దీక్ష శిబిరాన్ని ప్రారంభించిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మల్లపాటి సీతారాములు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కోట కోటి మాది మండల ఇంచార్జ్ కలిసా రమేష్ మాదిగ,పీహెచ్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎంకన్న మాదిగ,జిల్లా కార్యదర్శి కంచర్ల వెంకటేశులు మాదిగ,జిల్లా ప్రధాన కార్యదర్శి మాగంటి బాబురావు మాదిగ,మండల ఉపాధ్యక్షులు మోదుగు రమేష్ మాదిగ,సీనియర్ నాయకులు తేలూరి పుల్లారావు మాదిగ సీనియర్ నాయకులు అయినాల కనకరతం మాదిగ, నారపోగు లక్ష్మణరావు మాదిగ,గద్దల కమలాకర్ రావు మాదిగరి ఎక్కిరాల బాబురావు మాదిగ,మోస్ట్ సీనియర్ నాయకులు పమ్మి తిరుమలరావు మాదిగ, నల్లగట్ల బాబు మాదిగ, కన్నెగంటి పెద్ద హుస్సేన్ మాదిగ,కన్నెగంటి చిన్న యేషయ మాదిగ తదితరులు పాల్గొన్నారు.


# జగదీశ్వర్ రెడ్డి గారిపై సస్పెన్షన్ వేటు ఎత్తివేయాలి

## -బీఆర్ఎస్ ముదిగొండ మండల కమిటీ డిమాండ్

## -ముత్తారం గ్రామంలో అంబేద్కర్ గారి విగ్రహం ఎదుట నిరసన తెలియజేసిన పార్టీ శ్రేణులు

**ముదిగొండ (ముత్తారం) మార్చి 14సూర్య మేజర్ న్యూస్....**

అసెంబ్లీలో సూర్యాపేట శాసనసభ్యులు మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి గారిపై అసెంబ్లీలో వేసిన సస్పెన్షన్ వేటును వెంటనే ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఉదయం ముత్తారం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.శాసనసభలో ప్రశ్నించే గొంతుకు నొక్కడం అ ప్రజాస్వామ్యమని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి నాయకులు బంకా మల్లయ్య తీవ్రంగా విమర్శించారు ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు వెంటనే అమలు చేయాలని బడ్జెట్లో వివిధ పథకాలకు నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు స్పీకర్ ని కాంగ్రెస్ ప్రభుత్వం అవమానపరుచుకుంటుందని సభ సాంప్రదాయాలు హక్కులు గురించి వివరిస్తున్న సందర్భంలో కాంగ్రెస్ మంత్రులు జోక్యం చేసుకొని రాద్ధాంతం చేయడం సరైనది కాదన్నారు ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో



బీఆర్ఎస్ నాయకులు వల్లభనేని ప్రభాకర్ రావు మూల శ్రీనివాసరావు నారపంగు కిరణ్ మర్రి ఎల్లారావు తాళ్ల రమేష్ అమర్ గాని రామారావు ఎన్ బాబు నార్పొంగు వెంకటి నాదెండ్ల లక్ష్మయ్య బంకా నాగేశ్వరరావు కుక్కల నాగరాజు ఎల్ గోపి ఎల్ ప్రసాదు నారు పొంగు నానయ్య అడవ యోహాన్ నారపంగ పుల్లయ్య నార పొంగు ఏసోబు ఎల్ ఉపేందర్ ఇరుకు ప్రశాంత్ నారా పొంగు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# లోక్యతండాలో "హోలి" సంబురం షురూ..

## -ఆకట్టుకున్న బంజారుల కోలాటం..

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**



మండలంలోని లోక్యతండా, జగ్మల్ తండాలో మూడు రోజుల హోలి సంబురాలు ప్రారంభమైయ్యాయి. బంజారుల పెద్ద గేరియా, కారోబార్ ఇద్దరు హోలి వేడుకలను డప్పు దరువేసి ప్రారంభించారు. గ్రామ నాయ కులు మాజీ జడ్పీటీసీ వడ్తియా రాంచంద్రు నాయక్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్తియా సెత్రామ్ నాయక్, మాజీ ఎంపీటీసీ జర్పుల బాలాజీ నాయక్, శ్రీనివాస్, రాజు నాయక్, శ్రీను నాయక్ మరికొంతమంది పెద్దలు హోలి వేడుకలను ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుకల్లో భాగంగా మొదటి రోజు గురువారం సాయంత్రం లోక్యతండా, జగ్మల్ తండాలో కోలాటం కార్యక్రమాన్ని ప్రారంభించారు.



చెర్రా అంటూ కేకలు వేస్తూ, డ్యాన్సులు చేస్తూ సందడి చేశారు. ఈ కోలా టానికి రాష్ట్ర నలుమూలల నుంచి బంధువులు, స్నేహితులు వచ్చి తిలకిం చారు. మహిళలు బంజారా నృత్యాలు చేశారు. ఆటా పాటలతో సందడి చేశారు. యువత కేరింతలు కొట్టారు. ఎంతో సందడిగా సాగింది..

**ఆకట్టుకున్న కోలాటం, నృత్యాలు..**

రెండు తండాల్లో ప్రారంభమైన బజారుల కోలాటం చూపరులను ఆకట్టుకుంటుంది. బంజారా సంస్కృతి సంప్రదాయాలను అద్దం పట్టే విధంగా కోలాటం చేస్తూ బంజారులు సందడి చేశారు. లోక్యతండా, జగ్మల్ తండాలోని చౌరస్తాలో కోలాటమాడారు. వందలాధి మంది యువతీ, పెద్దలు, చిన్నారులు అందరు కలిసి బంజారా ఆటపాటలతో

**జగ్మల్ తండాలో సందడే సందడి..**

లోక్యతండా పంచాయతీ పరిధిలోని జగ్మల్ తండాలో హోలి సంబురాలు ఘ నంగా జరిగాయి. మాజీ ఎంపీటీసీ జ ర్పుల బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో వేడు కలను ఘనంగా ప్రారంభించారు. ఎంతో సందడిగా కోలాటం కార్యక్రమం జరిగింది. యువకులు డ్యాన్సులతో సందడి చేశారు. మహిళలు డ్యాన్సులతో సందడి చేశారు.

## శ్రీ అంకమ్మ తల్లి తిరుణాల సందర్భంగా రెండు జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలు ఘనంగా జరుగుతున్నాయి

**చింతకాని సూర్య మేజర్ న్యూస్ మార్చి 14**





ఖమ్మం జిల్లా చింతకాని మండలం కోమట్ల గూడెంగ్రామంలో శ్రీ అంకమ్మ తల్లి జాతర సందర్భంగా 12వ తారీకు నుండి 15 తారీకు వరకు జరిగే కార్యక్రమంలో 14వ తారీఖు నాడు రెండు జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలు ఘనంగా ప్రారంభమైనవి. ఈ కబడ్డీ ప్రారంభోత్సవమునకు జిల్లా నుంచి కృష్ణ ఫర్ పి ఈ టి, సుధాకర్ పిఈటి, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది, అంతేకాక గ్రామంలో శ్రీ అంకమ్మ తల్లి, మద్ది రావమ్మ తల్లి, మహాలక్ష్మమ్మ తల్లి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా గ్రామంలో ట్రాక్టర్ మీద బయలుదేరినాయి. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ పెద్దలైన వారు పాల్గొనడం జరిగింది. 15వ తారీఖు నాడు ఆఖరు రోజు కావున రెండు జిల్లాల స్థాయి కబడ్డీ ఫైనల్స్ ఘనంగా జరుగును. ఊరంతా కలిసి బోనాలు అమ్మవారికి సమర్పించడం జరుగుతుంది అంతేగాక డాన్స్ బేబీ డాన్స్ జిల్లాస్థాయి పోటీలు కూడా రాత్రి 7 గంటలకు నిర్వహించడం జరుగుతుంది. కావున ఈ కార్యక్రమంలో భక్తులు క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరుతున్నారు.

## ఇంటర్‌లింక్ లైన్ విజయవంతం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ముందస్తు వేసవి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నేడు 33/11 కెవి పిండిప్రోలు అనుసంధానం చేస్తూ ప్రత్యామ్నా య కొత్త 33 కెవి ఇంటర్‌లింక్ లైన్ విజయవంతం అయిం దని ఖమ్మం ఎస్ఈ ,ఇనుగుర్తి శ్రీనివాసా చారి ఛార్జ్ చేశా రు. (విద్యుత్ సరఫరా అందించడం)ఈ ఇంటర్ లింకింగ్ లైన్ వలన పిండిప్రోలు, తిప్పారెడ్డిగూడెం, హైదర్ సాయి పేట ఉపకేంద్రాలకు కూడా ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందుతుందన్నారు. ఆరెంపుల, కూసుమంచి ,మరిపెడ 132 కెవి సభ స్టేషన్ మూడు వైపుల నుండి విద్యుత్ సరఫరా అందించడానికి సాధ్యమవుతోంది, విద్యుత్ సరఫరా అంత రాయాలో కలిగినప్పుడు , ఈ ప్రత్యా మ్నాయ లైన్ ద్వారా విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా అందించడానికి , ఎంతగానో దోహద పడుతుంది అన్నారు. ఈ కొత్త లైన్ ద్వారా లోడ్ నిర్వహణ మరియు విద్యుత్ సరఫరా పునరుద్ధరణ మరింత సమర్థవంతంగా జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ డివిజనల్ ఇంజనీర్ , సిహెచ్ నాగేశ్వరావు , ఎ డి ఇ, ఎదులాపురం, బి.రామకృష్ణ , తిరుమలాయ పాలెం ఆర్ భాస్కర్ , కిలారు నాగేశ్వరరావు సీనియర్ లైన్ స్పెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టు వీడని ప్రయత్నంతో ఏదైనా సాధ్యమే..

## బీ పి నాయక్



**బోనకల్, విలేజ్ వాయిస్ :సూర్య మేజర్ న్యూస్....**

బోనకల్ మండలం జానకిపురం నుండి గ్రూప్ 2 ఫలితాల్లో 652 ర్యాంకు సాధించి అత్యున్నత ఉద్యోగాన్ని సాధించిన కోట గోపాల్ రావు ను కాంగ్రెస్ యువ నాయకులు బీ పి నాయక్ శుక్రవారం శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు . స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బీపీ నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి అత్యంత ప్రతిభ చూపిస్తూ రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీ పరీక్షలలో సత్తా చాటడం నిజంగా శుభ పరిణామం అని, గోపాలరావు చేసిన కృషి అభినందనీయమని గ్రూప్ 1 కూడా సాధించాలని అభిలాషించారు. ఈ సందర్భంగా గోపాలరావు తల్లిదండ్రులను శాలువాతో సత్కరించి సన్మానించారు. సరైన ఏకాగ్రత, పట్టుదలతో కూడిన ప్రయత్నం , నిర్దేశమైన లక్ష్యం ఉంటే ఏదైనా సాధ్యమేనని యువతను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో అనమర్ధి వెంకటేశ్వరరావు, తన్నీరు నరసింహారావు, గోగుల వెంకటేశ్వర్లు, గంగుల పాపారావు, బీరెల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మధిర మున్నూరు కాపు ఆధ్వర్యంలో ఘనంగా దేవి శెట్టి కృష్ణ జన్మదిన వేడుకలు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





మధిర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మున్నూరు కాపు నియోజకవర్గ అధ్యక్షులు ఆళ్ళ కృష్ణ నివాసంలో వారి ఆధ్వర్యంలో మున్నూరు కాపు మధిర టౌన్ సెక్రెటరీ దేవిశెట్టి కృష్ణ జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా ఆళ్ళ కృష్ణ మాట్లాడుతూ ప్రజాసేవలో జర్నలిస్టుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ మున్నూరు కాపు సంఘం వనభోజనాల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని నిలుపుకున్నటువంటి మన దేవిశెట్టి కృష్ణ మన కాపు సోదరులందరకు అనేక సేవా సహాయ సహకారాలు అందిస్తూ నేను సైతం అంటూ పిలిస్తే పలుకుతూ ముందుకొచ్చినటువంటి వ్యక్తి కృష్ణ అని ఆళ్ళ కృష్ణ తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సభ్యులు ఆళ్ళ కృష్ణ నీలం వెంకటేశ్వరరావు పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు ఇల్లూరు నవీన్ రామిశెట్టి శ్రీను వీరంశెట్టి సీతారాములు లంకే మల్ల నాగేశ్వరరావు వీరం శెట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఏ డబ్ల్యూ టి అవార్డు అందుకున్న ఆదిలక్ష్మి

**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్:-**




అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని లక్ష్మీ నగర్ అంగన్వాడి టీచర్ డి. ఆదిలక్ష్మిని ఉత్తమ అంగనవాడి టీచర్ అవార్డు, ప్రశంస పత్రాలు అందజేశారు.శిశు సంక్షేమ శాఖ మధిర ప్రాజెక్టు పరిధిలోని ఎర్రుపాలెం మండలం మూడవ సెక్టార్ పరిధిలోని లక్ష్మీ నగర్ నగర్ అంగన్వాడి టీచర్ డి.ఆదిలక్ష్మి ఉత్తమ అవార్డుకు ఎంపికై మహిళా దినోత్సవం సందర్భంగా ఉత్తమ అంగన్వాడి టీచర్ అవార్డును ప్రశంస పత్రాన్ని గురువారం ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ముజ్మిల్ ఖాన్ సమక్షంలో జిల్లా అధికారులు చేతుల మీదగా ఉత్తమ అంగన్వాడీ టీచర్ గా అవార్డుకి ఎంపికైన ఆదిలక్ష్మికి అవార్డు ను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల ఖమ్మం జిల్లాలో వివిధ శాఖలలో ఉత్తమ ఉద్యోగులుగా ఉత్తమ అవార్డుకు ఎంపికైన ఉద్యోగులకు మహిళా దినోత్సవం సందర్భంగా మెమెంటోఅవార్డులు ప్రశంస పత్రాన్ని గురువారం అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మధిర ప్రాజెక్టు అధికారులు సి.డి.పి.ఓ, బాలా త్రిపుర సుందరి,ఏ. సి.డి.పి ఓ, కృష్ణ శ్రీ,సూపర్వైజర్లు, సునీత,సరిత,పలువురు అధికారులు,సిబ్బంది, పాల్గొన్నారు.

## మానవ కళ్యాణానికి మార్క్సిజమే మార్గం

సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి

సిపిఐ ఎం ఆధ్వర్యంలో కారల్ మార్క్స్ 142వ వర్ధంతి సభ



భద్రాచలం,సూర్య (మేజర్ న్యూస్)– సమస్త మానవాళికి మార్క్స్ రాసిన గ్రంథమే మార్గదర్శమని మానవ కళ్యాణానికి మార్క్సిజమే మార్గమని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎమ్ బి నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం సిపిఐ ఎం భద్రాచలం పట్టణం కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్ల్ మార్క్స్ 142వ వర్ధంతి సభలో ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా రానున్న ఆర్థిక సంక్షోభానికి మార్క్స్ గ్రంథమే ప్రత్యన్యాయమని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న యుద్ధాలకు సామ్రాజవాదాలు అవలంబిస్తున్న ఆర్థిక విధానాలే కారణమమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలను సమీకరించి పోరాటాలను నిర్మించడమే మార్క్స్ ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన అన్నారు. ఈ వర్ధంతి సభకు సిపిఐఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బండారు శరత్ బాబు అధ్యక్షత వహించగా పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట్రామారావు, డి సీత లక్ష్మి, సంతోష్ కుమార్, పట్టణ కమిటీ సభ్యులు చాట్ల శ్రీనివాసరావు, కుంజా శ్రీనివాస్, సంద్ర భూపేంద్ర, కోరాడ శ్రీనివాసరావు, రవి, డి రామకృష్ణ, ముత్తయ్య, తదితరులు పాల్గొని మార్క్స్ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.

## హెూలీ ప్రతి ఒక్కరి జీవితాలు సంతోషాలు సంబురాలు నింపాలి

మాజీ కౌన్సిలర్ బండారి



కొత్తగూడెం మున్సిపాలిటీ, సూర్య(మేజర్ న్యూస్) – హెూలీ పండుగ సందర్భంగా 35 వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి హెూలీ పండుగ వేడుకలో పాల్గొని చిన్నారులతో, యువకులతో హెూలీ పండుగ సంబరాల లో పాల్గొన్నారు. ఈ హెూలీ పండుగ మీ జీవితంలో నుంచి అన్ని బాధలు తొలగించి అద్భుతమైన ఆనందాన్ని నింపి కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండేలా అదృష్టాన్ని కలిగించాలని కోరుకుంటూ ప్రజలందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారి రజనీకాంత్, కాళీ ,కందుకూరి గణేష్ ,జానీ, ఓం ప్రకాష్ పండిటు ,మణికంఠ ,నరసింహ, టెంపర్ శర్మ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత విలువైన పుస్తకాలను విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా చేయాలి

పుస్తకాలను బహుకరించిన బాల భాస్కర్ అభినందనీయులు

విలువైన పుస్తకాలను గ్రంథాలయాలు కప్పగించాలి

సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ జిఎం శ్రీనివాస్



కొత్తగూడెం సూర్య సింగరేణి, (మేజర్‌న్యూస్)– ఉన్నత చదువులు చదువుకుంటున్న పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలను అందుబాటులో ఉన్న గ్రంథాలయాలకు అప్పగించి ప్రతి ఒక్కరూ తమ ఉదారతను చాటుకోవాలని సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రెటరీ గుండా శ్రీనివాస్ ఒక ప్రకటనలో కోరారు. అత్యంత విలువైన పుస్తకాలను బహూకరించిన రిటైర్డ్ ఏజీఎం కే బాల భాస్కర్ ను ఆయన అభినందించారు. బాల భాస్కర్ సింగరేణి స్టోర్స్ విభాగంలో ఏజీఎం గా విధులు నిర్వహించి గత నెల 28వ తేదీన పదవి విరమణ చేసిన ఆయన వద్ద ఉన్న అత్యంత విలువైన పుస్తకాలను విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా చేసి ఉదారత ను చాటుకున్నారన్నారు. ఎంతో విలువైన అంతర్జాతీయ పబ్లికేషన్ చెందిన ప్రమాణిక పుస్తకా లను సింగరేణి విద్యా సంస్థల గ్రంథాలయాలకు బహుకరించి నందుకు అభినందనీయులన్నారు. బాల భాస్కర్ అందించిన బుక్ పుస్తకాలలో మెకానికల్ ఇంజనీరింగ్, మెంటల్ ఎబిలిటీ, లాజికల్ రీజనింగ్, బిజినెస్ మేనేజ్మెంట్, అమర్చుకు సంబంధించిన అంత విలువైన పుస్తకాలను అందించినందుకు అభినందనీయులన్నారు. బాల భాస్కర్ చూపిన మార్గంలోనే మరికొంత మంది ఉన్నత చదువులు చదువుకొని కీలక ఉద్యోగాల్లో ఉన్నటువంటి మేధావులు తమ వద్ద ఉన్న అత్యంత విలువైన పుస్తకాలను గ్రంథాలయాలకు కళాశాలలకు అందించి ఉదారతను చాటుకోవాలని కోరారు.

## భద్రాద్రిలో డయల్ యువర్ డిఎంకు విశేష స్పందన

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని డిఎం తిరుపతి హామీ



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) – భద్రాచలం డిపో పరిధిలోని ప్రధాన సమస్యలన్నీ పరిష్కరించడానికి కృషి చేస్తానని భద్రాచలం ఆర్టిసి డిపో మేనేజర్ తిరుపతి తెలిపారు. డిపో మేనేజర్ తిరుపతి శుక్రవారం డయల్ యువర్ డి ఎం పేరుతో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు ప్రయాణికులు ఫోన్ ద్వారా పలు సమస్యలను డిపో మేనేజర్ దృష్టికి తీసుకొని వచ్చారు. ముఖ్యంగా బూర్గం పహాడ్ బస్టాండ్‌లో టైం టేబుల్, టాయిలెట్స్, త్రాగే నీరు సదుపాయం కల్పించాలని కోరగా వెంటనే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా భద్రాచలం నుండి కరీంనగర్ వెళ్లే బస్సు తో పాటు పలు బస్సుల సమయాలను మార్చాలని కోరగా అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే కుదునూరు స్టేజి వద్ద, కలివేరు శివాలయం వద్ద బస్సులను ఆపాలని పలువురు కోరగా ఆపటానికి డ్రైవర్స్ ఆదేశాలు ఇస్తామని తెలిపారు. భీమవరం సర్వీసు కొత్త బస్సులు రాగానే ప్రారంభిస్తామని హైదరాబాదులోని కూకట్ పల్లి కి ఇప్పుడు వరకు ఐదు సర్వీసులు ఉన్నాయని ఇంకా అవసరమైతే పరిశీలిస్తామని ఈ సందర్భంగా ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 16న ఇల్లెందులో మంత్రి పొంగులేటి పర్యటన– పులి సైదులు

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్‌న్యూస్)– పట్టణ, మండలాలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన కోసం ఈనెల 16న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్య పర్యటన ఖరారు అయిందని ఇల్లెందు మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి సైదులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని పూబల్లిలో ఇందిరమ్మండ్లకు శంకుస్థాపన పనులకు మంత్రి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య శంకుస్థాపన పనులకు హాజరు కానున్నారని పులి సైదులు తెలిపారు. ఇల్లందు పట్టణం జెకె కాలనీలో ఐటిఐ కళాశాల, వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసున్నారని పేర్కొన్నారు. మండలంలోని పోలారంలో బిటి రోడ్డు, బోట్ తండాలో బిటి రోడ్, రొంపేడు చెక్పోస్ట్ సెంటర్లో బిటి రోడ్, లచ్చగూడెం మహబూబాద్ రోడ్డు రూట్‌లో బీటీ రోడ్ పనులకు మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శాసనసభ్యులు కోరం కనకయ్యలు శంకుస్థాపన చేయనున్నారని పులి సైదులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఈనెల 16 ఉదయం పార్టీ కార్యకర్తలు, క్రియాశీలక సభ్యులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు ప్రజాసంఘాల నాయకులు అన్ని వర్గాల నేతలు ప్రజలు మహిళలు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సింగరేణి డైరెక్టర్‌ను సన్మానించిన ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ అధికారులు



కొత్తగూడెం సింగరేణి సూర్య, ( మేజర్ న్యూస్)– సింగరేణి సంస్థ నూతనదానికి బాధ్యతలు స్వీకరించిన ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కే వెంకటేశ్వర్ల ను సింగరేణి ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ అధికారులు ఘనంగా సన్మానించారు. సింగరేణి డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు గురువారం సింగరేణి ఉమెన్స్ కళాశాలకు రావడంతో కళాశాల ప్రిన్సిపల్ ఇతర అధ్యాపకులు పూల బొకే అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సింగరేణి ఎడ్యుకేషన్ ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రెటరీ గుండా శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ కే సునీల్ కుమార్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చింత శారద, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సంధ్యారాణి లు పట్టు శాలువాతో సత్కరించి మెమెంటును అందించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు సాయి సుజాత, ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## బడ్జెట్ సమావేశాల్లో కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలను నిర్ణయించాలి

ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య



కొత్తగూడెం సూర్య సింగరేణి( మేజర్ న్యూస్)– తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలోనైన కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలను రూ 21వేలు తగ్గకుండా నిర్ణయించాలని ఏఐటీయుసి నాయకులు డిమాండ్ చేశారు. సింగరేణి కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలో జరిగిన కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్– ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య,ఉపాధ్యక్షులు కే డబ్బ్యు కిష్టాఫర్ లు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటుతున్నప్పటికీ కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచకపోవడం వల్ల తీవ్ర ఆందోళన చెందుతున్నారని,ఈ బడ్జెట్ సమావేశాల్లో నైనా కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ 21వేలకు తగ్గకుండా చెల్లించేట్లుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈనెల 7వ తేదీన హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన స్ట్రక్చరల్ సమావేశాల్లో గుర్తింపు కార్మిక సంఘం– ఏఐటీయూసీ నాయకులు, గౌరవాధ్యక్షులు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచి తక్షణమే అమలు చేయాలని, కాళీ క్వార్టర్స్‌ను కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలని, సింగరేణిలో అమలు చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల గైర్ హాజరు పై పెనాల్టీ విధానాన్ని రద్దు పరచాలని, ఈ ఎస్ ఐ ను అమలు చేయాలని యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చినట్లుగా నాయకులు తెలిపారు.కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుదలకు ఒకవైపున ప్రభుత్వంపై మరియు యాజమాన్యంపై పోరాడుతూనే మరోవైపున చర్చల ద్వారా గుర్తింపు కార్మిక సంఘం తరపున ఒత్తిడి తీసుకొస్తున్నట్లుగా తెలిపారు.ప్రస్తుతం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు దేని ఆధారంగా వేతనాల పెంచడానికి అవకాశాలు ఉన్నాయో,మెరుగైన వేతనాలు చెల్లించడానికి పరిష్కారం కై ఏఐటియుసి ప్రయత్నం చేస్తుందని తెలిపారు. 18 రోజుల సమ్మె సందర్భంగా ఒప్పందంలోని పెండింగ్ అంశాలను పరిష్కరించుకోవడానికి, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ప్రత్యేకమైన వేతనాలను సాధించుకోవడానికి కాంట్రాక్ట్ కార్మికులు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఎం చంద్రశేఖర్,సిహెచ్ శ్రీను, గోపి, సురేష్, కళావతి, పద్మ,లక్ష్మి,ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని మసీదులో ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన నెల సందర్భంగా శుక్రవారం ఇఫ్తార్ విందును హరిహర ఫౌండేషన్ వ్యవస్థపక అధ్యక్షులు , శివాలయం పునర్నిర్మాణ వ్యవస్థాపకులు మారగని శ్రీనివాసరావు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయనను ముస్లిం సోదరులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఆర్ యూత్ సభ్యులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## కొమ్ముగూడెం శ్రీరాధాకృష్ణ స్వామి కళ్యాణానికి హాజరైన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు మండలం కొమ్మగూడెం పంచాయతీ పరిధిలోని నాయకులగూడెం గ్రామంలో శుక్రవారం జరిగిన శ్రీ రాధాకృష్ణ స్వామి కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య హాజరై స్వామి వారి కి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ ఎమ్మెల్యే కోరం కనకయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, మాజీ ఎంపిటిసి పుణెం సురేందర్, తాటి యశోద, కాకాటి భార్గవ్, డి శివ, పాయం నవీన్, తాటి రాంబాబు, నాగార్జున, మూతి కృష్ణ, గుగ్గుల లక్ష్మయ్య, చీమల వెంకన్న, గ్రామ పెద్దలు పాయం రామచంద్రం, చాపల పద్మ, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## మార్గదర్శకులుగా నిలుస్తున్నమహిళలు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, సమాజంలో మార్పునకు మార్గదర్శకులుగా నిలిచిన మహిళలను స్మరించుకుందాం. వారి అంకితభావం, ధైర్యం, పట్టుదల నేటి తరానికి స్ఫూర్తినిస్తున్నాయి.విద్య, ఆరోగ్యం, శాస్త్ర సాంకేతిక రంగాలలో మహిళలు విశేషమైన విజయాలు సాధిస్తున్నారు. రాజకీయ, సామాజిక రంగాలలో మహిళలు నాయకత్వ పాత్రలను పోషిస్తున్నారు. వ్యాపార, పారిశ్రామిక రంగాలలో మహిళలు తమదైన ముద్ర వేస్తున్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా తనదైన శైలిలో ప్రజల పట్ల ,వృత్తిపట్ల, అంకితభావం సేవ చేస్తున్న మహిళ బి శంకరమ్మ ఫ్యాన్ ఇండియా సోకియో కల్చరల్ అసోసియేషన్ హైదరాబాద్ ప్లాంటోరియంలో సైన్స్ సెంటర్ లోని భాస్కర్ ఆడిటోరియంలో ఇటీవల నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఇన్స్పైర్ వుమెన్ పురస్కారం 2025 దేశంలోని ఆరు రాష్ట్రాలకు చెందిన మహిళలకు 23 మంది మహిళలకు ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ అవార్డులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో నర్సింగ్ ఆఫీసర్ గా పని చేస్తున్న బి శంకరమ్మ కు సినీ హీరో సుమన్ తల్వార్ ప్రముఖ సినీనటి దివ్యవాణి చేతులు మీదుగా ఇన్స్పైరింగ్ ఉమెన్ జాతీయ పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సెంట్రల్ మినిస్టర్ వేణుగోపాల చారి ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ విశిష్ట సేవలు అందించిన వారికి మహిళా దినోత్సవ సందర్భంగా అభినందనలు తెలియజేశారు అవార్డు గ్రహీతలను ఉద్దేశించి మాట్లాడుతూ బాధ్యత మరింత పెరిగిందని ప్రజలకు మరిన్ని సేవలందించాలని రానున్న దినాల్లో ఇంకా గొప్ప పురస్కారాలు అందుకోవాలని కోరారు.

## ప్రకృతి సభలో పాల్గొనాలని.. కలెక్టర్‌కి ఆహ్వానం



**కొత్తగూడెం అర్బన్ ,సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో, ఈ నెల 23వ తేదీన జరుగనున్న ప్రకృతి ఆరోగ్య మహాసభలకు హాజరు కావాలని కోరుతూ.. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు ప్రకృతి ప్రేమికులు మొక్కను అందించి ఆహ్వానం పలికారు.జిల్లాలోనే ప్రకృతి పర్యావరణం పై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న కలెక్టర్ ని సభలకు వచ్చి సందేశం ఇవ్వాలని సభ్యుల విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆశ్రమ సభ్యులను అభినందిచి సభలో పాల్గొంటానని తెలియజేశారుజిల్లా కలెక్టర్ కు ఆహ్వానం పలికిన వారిలో కొత్తగూడెం మున్సిపల్ గ్రీన్ అంబాసిడర్ మొక్కల వెంకటయ్య,సభల కో –ఆర్డినేటర్ జి సుగుణ రావు, మొక్కల రాజశేఖర్, బంగారి శంకర్, దయానంద సాగర్, రాజేష్ లు ఉన్నారు.

## నిజాయితీ చాటుకున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ పాషా



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** విధి నిర్వహణలో ఉన్న పోలీసు మానవత్వంతో పాటు నిజాయితీని చాటుకున్నారు. ట్రాఫిక్ కానిస్టబుల్ పాషా కు విద్యానగర్ యూనియన్ బ్యాంక్ వద్ద రోడ్ పై డబ్బులు దొరికాయి. ఆ డబ్బులు ఎవరివనే కోణంలో చుట్టుపక్కల వారిని విచారిస్తున్న క్రమంలో విద్యానగర్ కు చెందిన కుమారస్వామి 9వేలు డ్రా చేసుకుని వెళ్తుండగా డబ్బులు పోగొట్టుకున్నట్టు చెప్పగా అతను చెప్పిన వివరాలు నిర్ధారణ చేసుకుని గురువారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై మదార్ సాబ్ చేతుల మీదుగా ఆయనకు డబ్బులు తిరిగి అందచేశారు. పోగొట్టుకున్న డబ్బులు అందుకున్న కుమారస్వామి ఉద్వేగభరితంగా మాట్లాడుతు ట్రాఫిక్ కానిస్టేబుల్ పాషాకు కృతజ్ఞతలు తెలిపారు. అక్కడే ఉన్న పలువురు ట్రాఫిక్ పోలీసుల నిజాయితీని మెచ్చుకుని ఆయన అభినంధనలు తెలిపారు.

# వీకే ఓసిని సింగరేణి నిర్వహించాలి

### ప్రైవేటీకరణ ను రద్దుచేయాలి : ఏఐటీయూసీ



**కొత్తగూడెం సూర్య సింగరేణి( మేజర్ న్యూస్)-** కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు వీకేఓసి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి జిఎం శాలేం రాజు కు మెమొరాండం అందజేశారు. బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జునరావు అధ్యక్షతన సమావేశం జరుగగా ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్‌లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ కొత్తగూడెం వీకే ఓసిలో బొగ్గు వెలికి తీసే పనిని ప్రైవేటువారికి అప్పగిస్తే కొత్తగూడెం ఏరియా పరిస్థితి ఏమైపోవాలని ఆందోళన వ్యక్తం చేశారు. వీకే ఓసి ప్రైవేటీకరణ ప్రయత్నాలను చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సింగరేణి మనుగడ కార్మికుల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే ప్రైవేటీకరణ ను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే సంస్థకు రావాల్సిన రూ 35వేల కోట్ల బకాయిలను చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి నీ నిర్వీర్యం చేస్తుందన్నారు. ప్రైవేటీకరణ విషయంలో ప్రభుత్వం పునరాలోచించుకోవాలని కోరారు. లేని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏటువంటి పోరాటాలకు అయిన సిద్ధమని తేల్చిచెప్పారు. అన్ని కార్మిక సంఘాలు తమతో కలిసి వచ్చి ప్రైవేటీకరణను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రైవేటీకరణ మీద అనేక ఉద్యమాలు చేస్తున్న సంఘం ఏఐటీయూసీ అని రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం ప్రైవేటీకరణ కు ముందుకు పోతే సహించేది లేదన్నారు. ప్రైవేటు వాళ్ళతో బొగ్గు తీస్తే ఇక్కడి కార్మికులు ఎమైపోవాలని ఇప్పటికే కొత్తగూడెం లో బొగ్గుగనుల లేక వివిధ ఏరియా లకు డిపుటేషన్ ల మీద వెళ్లి పని చేస్తున్నారు అని వారి అందరి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ప్రైవేటీకరణ ను అడ్డుకోవడానికి తమ యూనియన్ సిద్ధంగా ఉన్నదని తెలిపారు ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శి వంగా వెంకట్ , కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరాస్వామి, కార్పోరేట్ కార్యదర్శి రమణమూర్తి, ఆఫీస్ బేరర్ లు పిట్ సెక్రటరీ లు ,కార్మికులు పాల్గొన్నారు.

## పెద్దమ్మగుడిలో వైభవంగా "చండీహెూమం"





**పాల్వంచ రూరల్, సూర్య(మేజర్ న్యూస్)-** పౌర్ణమిని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం- జగన్నాధపురం 'గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో "చండీహెూమం" దేవస్థాన ఆవరణలో గల యాగశాలలో శుక్రవారం నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో, వేదమంత్రాలతో అమ్మవారి ఉత్సవ విగ్రహమును దేవాలయం నుండి యాగశాలకు తీసుకొనివచ్చి, మండపారాధన, గణపతి పూజలు జరిపి అనంతరం చండీ హెూమం, చివరన పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. ఈ హెూమంలో 25 మంది దంపతులు ఒక్కొక్కరు రూ.2516/- రుసుము చెల్లించి చండీహెూమంలో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు, వేదపండితులు చండీహెూమంలో పాల్గొన్న వారికి ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు. అనంతరం చండీహెూమం చేసుకున్న భక్తులకు అమ్మవారి అన్నప్రసాద వితరణ గావించారు.

### పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకము

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో శుక్రవారంను పురస్కరించుకొని దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీమతి ఎన్.రజనీ కుమారి ఆదేశాల మేరకు అమ్మవారికి పంచామృతములతో వైభవముగాఅభిషేకమునిర్వహించారు.ముందుగామేళతాళాలతో దేవస్థాన అర్చకులు,భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మ వారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాటు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు పూజలలోపాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించారు. ఈకార్యక్రమంలోభక్తులు,అర్చకులు,సిబ్బంది, పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా వేణుగోపాలస్వామి కళ్యాణ మహెూత్సవం



### పట్టు వస్త్రాలు సమర్పించిన నూతన చైర్మన్ ఢిల్లీ దంపతులు





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని కాకర్ల గ్రామ పాలగుట్టపై స్వయంభూగా వెలసిన శ్రీ రుక్మిణి సహిత సంతాన వేణుగోపాల స్వామి కళ్యాణ మహెూత్సవం కన్నుల పండుగగా జరిగింది. సోమవారం ఉదయం దేవస్థానంలో శ్రీ కృష్ణ ఉత్సవ నూతన కమిటీ ఆధ్వర్యంలో మంగళ వాయిద్యాల నడుమ మామిడి తోరణ అలంకరణ నిర్వహించారు.అనంతరం హెూలీ పౌర్ణమి సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు,హెూమం, గోత్ర నామార్చన నిర్వహించారు. ప్రత్యేక కార్యక్రమాలకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.పూజా కార్యక్రమాలలో మండల పరిధిలోని వివిధ గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.రాత్రి స్వామి వారి కల్యాణ మహెూత్సవాన్ని తిలకించేందుకు ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు.వేణుగోపాల స్వామి కళ్యాణ మహెూత్సవానికి దేవస్థాన నూతన చైర్మన్ ఢిల్లీ వెంకటేశ్వర్లు దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు.ఆలయ అర్చకులు రుక్మిణి సహిత సంతాన వేణుగోపాలస్వామి కళ్యాణ మహెూత్సవాన్ని విచ్చేసిన ప్రముఖులు,భక్తుల నడుమ కన్నుల పండుగగా కనివిని ఎరుగని రీతిలో ఘనంగా నిర్వహించారు.కళ్యాణ మహెూత్సవాన్ని తిలకించేందుకు విచ్చేసిన భక్తులకు మహా అన్న ప్రసాద వితరణను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్లు అల్లాడి నరసింహారావు,చెరుకుపల్లి కృష్ణయ్య, మాజీ ఎంపిటిసి పొన్నెకంటి సతీష్ కుమార్, సొసైటీ చైర్మన్ చీమలపాటి భిక్షం, చావా వెంకట రామారావు, మిర్యాల రమేష్, వెంకట నర్సయ్య, వెంకటేశ్వర్లు, సున్నం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.